నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
మంగళవారం 8 జులై 2025
పేజీలు 8







# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

- ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న కూటమి ప్రభుత్వం
- సంవత్సర కాలంలోనే అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న రాష్ట్రం
- సోమరాజుపల్లిలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి డాక్టర్ స్వామి

సింగరాయకొండ, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని సోమరాజు పల్లి పంచాయతీ టీపీనగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో 26 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అభివృద్ధిని అగాథం లోకి నెట్టి వేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే మంచి పాలనను అందించడమే కాకుండా, గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడమే కాకుండా, ప్రతి కుటుంబంలో చదువుకునే ప్రతి పిల్లవాడికి తల్లికి వందనం పథకం ద్వారా 13వేల రూపాయలను ప్రభుత్వం అందించింది అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని రాబోయే ఆగస్టు 15వ తేదీ నుండి రాష్ట్రంలో అమలు చేయనున్నట్లు మంత్రి స్వామి తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడమే

మిగతా 3లో

# మీ ఆశీస్సులే కొండంత బలం

### మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తా
### ఒంగోలును సుందరంగా తీర్దిదిద్దుతాం
### 'సుపరిపాలనలో తొలి అడుగు'లో డిజేకు స్వాగతం
### 24, 25 డివిజన్లలో ఇంటింటికి పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మీకు నేనున్నా.. మీ ఆశీస్సులే నాకు కొండంత బలం. మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా రెటింపు ఉత్సాహంగా పని చేస్తానని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' ఒంగోలు నగరంలో ఉత్సాహంగా కొనసాగుతోంది. స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఇంటింటికి పర్యటిస్తున్నారు. సోమవారం 24, 25 డివిజన్లలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఏడాది పాలనపై ముద్రించిన కరపత్రాలను అందజేసి సుపరిపాలన గురించి వివరించారు. ఏడాది పాలనలో సిఎం చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందించారని

మిగతా 3లో

# పార్టీలో ఉంటూ వెన్నుపోటు సహించం



- సేవ చేస్తే చాలు.. విమర్శిస్తే బయటకు
- పార్టీ వేదికగా దోచేవాళ్లు బయటకు వెళ్లాలి
- లోపలి వాళ్లే ముంచితే పార్టీ ఎలా బతకాలి
- విమర్శలు చేస్తే సహించను సేవ చేసే వరకే టిడిపిలో స్థానం
- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఘాటైన హెచ్చరికలు

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపిలో ఉండి టిడిపినే విమర్శిస్తున్న వాళ్లు పార్టీ నుంచి బయటకు వెళ్లిపోవచ్చు పార్టీని విమర్శిస్తే సహించేది లేదు అంటూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఘాటైన హెచ్చరిక చేశారు. సోమవారం పామూరు శేష మహల్ ప్రాంగణంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ప్రచార సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశానికి టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీకి ప్రజాసేవ చేసే వాళ్లే పార్టీలో పనిచేయాలి. టిడిపిని అడ్డం పెట్టుకుని డబ్బు సంపాదించాలనుకునే వాళ్లకు ఈ పార్టీలో చోటు లేదు. ఇది పదవుల కోసం

మిగతా 3లో

# సీఎంను కలసిన ఎమ్మెల్యే ఉగ్ర

### బయోగ్యాస్ ప్లాంట్ పనుల వేగం పెంచాలని విజ్ఞప్తి
### ఫ్లోరైడ్ సమస్యపై సమగ్ర వివరాలు అందజేత
### ఉగ్ర నరసింహారెడ్డి సేవాప్రవణతపై సీఎం సంతృప్తి

సూర్యప్రతినిధి, ఒంగోలు

నవ్యాంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సోమవారం సాయంత్రం టిడిపి కేంద్ర కార్యాలయంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని దివాకర పురంలో రిలయన్స్ సంస్థ నిర్మిస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరాన్ని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. కొన్నేళ్లుగా ఫ్లోరైడ్ నీటి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్వచ్ఛమైన ఇంధన ప్రాజెక్టు వేగంగా పూర్తి కావడం అత్యవసరమని వివరించారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న ఉగ్ర తీరుపై ప్రశంసలు కురిపించారు.



## అభివృద్ధి నినాదం..
# సంక్షేమం విధానం

### దేశానికే తలమానికంగా చంద్రబాబు పాలన
### త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలు
### ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
### ప్రజల ఆకాంక్షలకనుగుణంగా కూటమి ఏడాది పాలన
### 'సుపరిపాలనలో తొలి అడుగు'తో ఇంటింటికి వెళ్లి వివరించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

3 లో...

# 10న 'మెగా టీచర్ పేరెంట్' మీటింగ్ నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం



3 లో...

# మండల టిడిపి పార్టీ అధ్యక్షులుగా వాకా ఆనంద శేషుబాబు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే ఆనందబాబు సమక్షంలో సోమవారం నియమించడం జరిగింది.స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జరిగిన విస్తృతస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో నూతనంగా ఆనందబాబు నూతన కమిటీని ప్రకటించారు.మండల పార్టీ అధ్యక్షులు వాకా ఆనంద శేషు బాబు,ఉపాధ్యక్షులు గా నూతక్కి దినకర్ బాబు,ప్రధాన కార్యదర్శి జి.లెనిన్ కార్యనిర్వాహక కార్యదర్శులుగా వరికూటి రామ మనోహర హరిప్రసాద్,వేములపల్లి సుధారాణి,పప్పల గంగాధర్,కార్యదర్శులుగా యలవర్తి జార్జ్,యర్రంశెట్టి పార్ధ సారధి,షేక్ సయ్యద్ మహమ్మద్ ఖాద్రి,కోశాధికారిగా తడవర్తి సోమశేఖర్,క్లస్టర్ కమిటీ కన్వీనర్లుగా 9 వ క్లస్టర్ కన్వీనర్ మోటూరి పుణ్య శ్రీనివాసరావు (చినబాబు),10 వ క్లస్టర్ కన్వీనర్ గా వామనపల్లి వెంకట కోటేశ్వరరావు,భట్టిప్రోలు మండల అనుబంధ విభాగ అధ్యక్షులుగా తెలుగు యువత పోతార్లంక రాజేష్,ఎస్సీ సెల్ నన్నెపాముల జైపాల్, బీసీ సెల్ జొన్నాదుల వెంకటేశ్వరావు,ఐ టి డి పి సెల్ గోవర్ధనగిరి నవీన్ ఎంపికైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా వేమూరు శాసన సభ్యులు,మాజీ మంత్రి ఆనంద బాబు నూతనంగా నియమితులైన వారందరికీ అభినందనలు తెలిపారు.భట్టిప్రోలు మండల తెలుగు దేశం పార్టీ బలోపేతంకు అందరూ కృషి చేయాలని ఆనందబాబు దిశా నిర్దేశం చేశారు.



## ఎస్సీ వర్గీకరణ ఫలాలు సద్వినియోగం చేసుకోవాలి

నగరం, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందరూ సద్వినియోగం చేసికోవాలంటే తమ పిల్లలను బాగా చదివించుకోవాలని పలువురు వక్తలు ఉద్బోధించారు. సోమవారం మండల పరిధిలోని బోరమాదిగపల్లిలో పలువురు ఎంఆర్‌పీఎస్ నాయకులు ఎంఆర్‌పీఎస్ జండా ఆవిష్కరణ చేశారు. నాయకుడు కె. చక్రపాణి మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ చందోలు దేవదాసు, ఎంఆర్‌పీఎస్ నాయకులు పెరవలి రంజిత్, సిహెచ్. రత్నం, పి. క్లారెన్స్‌బాబు, జె. సురేష్, పి. రాజు, కె. అమర్‌నాథ్, కె. నవీన్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షుడిని అభినందించిన ఎమ్మెల్యే



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన గాజుల వెంకటసుబ్బయ్య,వేమూరు శాస నసభ్యులు నక్కా ఆనందబాబు ను వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య ఎమ్మెల్యే ఆనం దబాబును శాలువాలతో,పూల బొకేలతో ఘనం గా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతనను నమ్మి మండల పార్టీ బాధ్య తలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహి స్తానని, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ సంద ర్భంగా సుబ్బయ్య ను శాసన సభ్యులు శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లి వెంకటేశ్వరరావు, సుబ్బారావు,తులం రమేష్ బాబు,సురేష్,పోతురాజు,పెనుమూడి వెంకట సుబ్బారావు,జి.గోపి,వెలివెల ధర్మేంద్ర, తాడి కొండ కోటేశ్వరరావు, శ్రీరామమూర్తి, సీతారా మయ్య, బి.శ్రీనివాసరావు,పిల్లి రాజారావు, సుధాకర్, బాబురావు,జితేంద్ర, నాగరాజు, రామయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో సమస్యలను పరిష్కరించేందుకే తొలి అడుగు: శ్యామల కాశిరెడ్డి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గ్రామాలలోని సమస్యలను తెలుసుకొనందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభించారని ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మొగులూరు నందు గల బీసీ కాలనీ వెలిగండ్లలో బీసీ కాలనీలలో ఇల్లు ఇల్లు తిరిగి సమస్యలన్నీ అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు నీటి సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వాటిని ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. గత పాలకులు ప్రజలను పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. కొంతమంది మహిళలు వీధిలైట్లు కూడా వెలగడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, వెదుళ్ళ చెరువు గ్రామ పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణారావ చిట్టి నరసింహారావు, మాల్యాద్రి, మహేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డ్రిల్ మాస్టర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మాస్టారు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ప్రైవేటు పాఠశాలలో డ్రిల్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న టిడిపి సానుభూతిపరుడు నల్లిబోయిన శ్రీనివాసరావు అకాల మరణానికి చింతిస్తూ పిట్టలవానిపాలెం మండలం గోకరాజు నల్లిబోయిన వారి పాలెంలో నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు డ్రిల్ మాస్టర్ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అఫ్జల్, గోకరాజు శ్రీధర్ వర్మ, వెంకటపతి రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు కమిటీ శ్రీనివాసరావు, పమిడి వెంకట్రామయ్య, అశోక్ కుమార్, అంజిబాబు, నాగరాజు, బత్తుల శ్రీనివాసరావు, నర్రా గోపిరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం కార్మికుల సమస్యలపై దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు సిఐటియు పురపాలక సాంకేతిక విభాగ కార్మికులు. బాపట్ల పురపాలక కార్యాలయం వద్ద సోమవారం త్రావ్వా కాలవ వంతెన పై మాన వహారం గా ఏర్పడి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తంచేశారు. సిఐటియు బాపట్ల జిల్లా నాయకులు. తిరుమలరెడ్డి మాట్లాడుతూ గతంలో 17 రోజుల సమ్మె ఒప్పందాలను అమ లు చేయకుండా వేతనాలు పెంచాలని, సమస్య లు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న పట్టిం చుకోని రాష్ట్రప్రభుత్వం, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జూలై 12 నుండి అత్యవసరాలు మం చినీళ్లు, విద్యుత్తు లాంటి విధులు నిర్వహిస్తున్న కార్మికులు కూడా నిరవధిక సమ్మెలోకి వెళ్లి ఆం దోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఇంజనీ రింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు అమలుచేయాలి, జీవో నెంబర్ 36 ప్రకారం 24,500 వేతనం అమలుచేయాలి,తక్షణం తల్లి కివందనం ఇవ్వాలి,ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలి,గత సంవత్సరం 17రోజుల సమ్మె ఒప్పందాలు అమ లుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల పట్టణ అధ్యక్షులు ఓ.లక్ష్మణరావు, సిఐటియు నాయకులు కె.శరత్ మున్సిపల్ ఇం జనీరింగ్ వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా నాయకులు రత్నం,నాని,చక్రవర్తి యూనియన్ బాపట్ల పట్టణ అధ్యక్షులు మురళీకృష్ణ, నాయకులు హరిబాబు, ప్రమీల, అశోక్ సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఎస్ఎం జూని యర్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ జి దుర్గాప్రసాద్ అధ్యక్షతన విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ దిశా బాపట్ల జిల్లా సహకారంతో రెడ్ రిబ్బన్ క్లబ్ నందిరాజ్ తోట గ్రామ సిరి బి ఐ ఆధ్వర్యంలో హెచ్ఐవి వ్యాప్తి పై యుక్త వయసులో ఉన్న యువతకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. హెచ్ఐవి వ్యాప్తి, నియంత్రణ, నివారణ మార్గాలు, వైద్య సదుపాయాల ప్రాముఖ్యత వివరించారు. వ్యాధి నివారణ ఏ ఆర్ టి మందులు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు సమాజంలో అందరితో సమానంగా జీవించవచ్చునని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ ఎం జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ సతీష్, రెడ్ రిబ్బన్ క్లబ్ నోడల్ ఆఫీసర్ యు లావణ్య, బేబీ రాణి, లక్ష్మీ తులసి, గ్రామ సిరి టిబి ఏపీ సాస్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏ శ్రీనివాస్ రెడ్డి, ఓ లక్ష్మీ, గ్రామ సిరి సిబ్బంది పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం,మరియు పద్మశ్రీ గౌరవ పెద్దలు మన అన్న మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా వెలిగండ్లలో జండా ఎగరవేసి కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు గూడూరు శేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జుటికే డానియల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పల్లె మాదిగ, యద్దన పూడి సలోమన్ రాజు, పాస్టర్ తాతపూడి సుందర్ రావు, కంకణంపాడు మాజీ ఎంపీటీసీ తాళ్లూరు కిషోర్, పందువ సర్పంచ్ మల్లెల మహేష్, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, మన్నేపల్లి మనోహర్, ఎమ్మార్పీఎస్ నాయ కులు కార్యకర్తలు పాల్గొని ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్స వం, పెద్దలు పద్మశ్రీ గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజు వేడుకలు వెలిగండ్లలో ఘనంగా నిర్వహించారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి: ఎస్సై



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: యువత భవిష్యత్ బాగుండాలంటే మాదకద్రవ్యాలకు దూరంగా ఉం డాలి అని ఎస్సై టి అనిల్ కుమా ర్ అన్నారు. సోమవారం స్థానిక ఐలాండ్ సెంటర్లో ప్రజలతో మాద క ద్రవ్యాల వల్ల జరిగే పరిణా మాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవిం చిన, కలిగివున్న నేరమేనన్నారు. ప్రభుత్వాలు వీటిపై ఉక్కు పాదం మోపేందుకు చట్టాలను కఠిన తరం చేసేయన్నారు. ఎక్కడైనా మాదకద్ర వ్యాలు, డ్రగ్స్, గంజాయి లాంటి పదార్థాలు కని పిస్తే వెంటనే 1972 నెంబర్ కు తెలియజే యాలన్నారు. ఇప్పటికే ఈగల్ టీములు ప్రజలలో అవగాహన కల్పిస్తున్నాయని ఆయన అన్నారు. విద్యార్థులు వీటి పట్ల ఆకర్షితులై దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలకు తెగబడుతున్నారన్నారు. కావున మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేసిన రోజునే ఈ మహమ్మారిని రాష్ట్రం నుండి తరిమి వేయగలుగుతామని ఆయన అన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్:మండల కేంద్రమైన భట్టిప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం మండల పరిధిలోని గ్రామాల అన్నింటిలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏఈ ఎం శాంత కుమారి సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపల్లె నుండి భట్టిప్రోలు వరకు ఉన్న విద్యుత్ మెయిన్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం గం 8 ల నుండి ,మధ్యాహ్నం గం 2 ల వరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు.ఈ అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె కోరారు.



## అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి** తప్ప, ఏ ఒక్క గ్రామంలోనూ అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు లేవన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిస్థాయి అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దబోతున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి తీసుకువచ్చిన పి 4విధానం ద్వారా ప్రతి పేదవాడిని సంపన్నుడిగా అభివృద్ధి వైపు ప్రభుత్వం నడిపిస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకొని ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, నాయకులు మించల బ్రహ్మయ్య, సన్నె బోయిన మాలకొండయ్య, నీటి సంఘం అధ్యక్షులు పూడి రోసి రెడ్డి, నర్రా రాంబాబు, సేలం చంటి, షేక్ నాసిర్, బక్క రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మీ ఆశీస్సులే కొండంత బలం

**మొదటి పేజీ తరువాయి** వివరించారు. ఆర్థిక సంక్షోభంలో కూడా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారు. ఏడాది పాలనలో ఒంగోలు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తామని భరోసాను ఇచ్చారు. దామచర్ల వెంట మేయర్ గంగాడ సుజాత, పార్టీ ముఖ్య నేతలు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పార్టీలో ఉంటూ వెన్నుపోటు సహించం

**మొదటి పేజీ తరువాయి** చేరే పార్టీ కాదు. ప్రజల అభిప్రాయాలను ముందుకు తీసుకెళ్లే ఉద్యమం అని అన్నారు. వైసీపీ వాళ్లు ఆనందంగా ఉన్నారు. ఎందుకంటే మన టిడిపిలోనే కొంతమంది మన టిడిపిని దూషించే పనిలో ఉన్నారు. ఇది గతంలోనూ జరిగింది. ఇప్పుడు మరింత ప్రమాదకరంగా మారుతుంది. పార్టీలో ఉండి విమర్శలు చేస్తే అది కార్యకర్తల మనోబలాన్ని దెబ్బతీసే పని అని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బాగుపడతాం కక్ష సాధింపు చర్య పాలన కాకుండా మంచి పాలన అందిస్తారనే నేపంతో టిడిపి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. గత ప్రభుత్వంలో దౌర్జన్యాలు అరాచకాలు తప్పుడు రికార్డులు మార్చుకోవడం పింఛన్లు కొందరికే ఇవ్వడం అది వైసిపి దౌర్జన్యం పార్టీకే సాధ్యం అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందరికి అందించడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉంటే టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, లేదా నన్ను నేరుగా సంప్రదించండి. మీ సమస్యలపై తక్షణమే స్పందిస్తాం. టిడిపిలో కార్యకర్తల గొంతే నిర్ణాయకం వాళ్లే శక్తి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి దశరథరాములు, గుంటుపల్లి శ్రీనివాసులు, సయ్యద్ అమీర్‌బాబు, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) షేక్ గౌస్ బాషా, ఆకుపాటి వెంకటేష్, ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, టిడిపి నాయకులు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# అభివృద్ధి నినాదం.. సంక్షేమం విధానం

**దేశానికే తలమానికంగా చంద్రబాబు పాలన - త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలు**

**ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం - ప్రజల ఆకాంక్షలకనుగుణంగా కూటమి ఏడాది పాలన**

**'సుపరిపాలనలో తొలి అడుగు'తో ఇంటింటికి వెళ్లి వివరించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**





దర్శి, మేజర్‌న్యూస్: అభివృద్ధి మా నినాదం సంక్షేమమే మన విధానం అని, దేశానికే తలమానికంగా చంద్రబాబు పరిపాలన కొనసాగుతుందని దర్శి తెదేపా ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సుపరిపాలన తొలి అడుగులో భాగంగా సోమవారం పట్టణంలోని కురిచేడు రోడ్డులో గల ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. అనంతరం 12వ వార్డులో ఇంటింటికి వెళ్లి కూటమి ఏడాది పాలనను వివరించారు. ఏడాది కూటమిపాలనలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ సారధ్యంలో ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి రవికుమార్ సారధ్యంలో అభివృద్ధి ప్రభుత్వం పరుగులు తీస్తుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నాయని వివరించారు. అయితే ఈ ఏడాది పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారా లేరా ప్రజలకు పథకాలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఇంటింటికి వెళ్లి తెలుసుకుంటున్నామని చెప్పారు. ప్రజా దీవెన.. ఆశీస్సులతో అభివృద్ధి లో ప్రభుత్వం దూసుకెళ్తుందన్నారు. నగర పంచాయతీగా ఉన్న దర్శిని గ్రేడ్ 2 మున్సిపాలిటీగా సుందరంగా తీర్చిదిద్దుకొని పట్టణంగా రూపకల్పన చేసి దర్శిని అభివృద్ధి దిశగా మారుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యేనారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్న, వార్డ్ కౌన్సిలర్ నక్క చంద్ర - రంగా, బూత్ ఇంచార్జిలు వార్డ్ అధ్యక్షులు షేక్ రజాక్ బాషా, షేక్ మీరావలి, క్లస్టర్లు నారపుశెట్టి మధు, అంకయ్య, రామారావు దర్శి పట్టణ టిడిపి నాయకులు, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

### అభివృద్ధిలో దర్శిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ.

రాష్ట్రంలోనే దర్శిని అభివృద్ధి చేసి నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ఏడాది కూటమి పాలనలో దర్శి పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళగలుగుతున్నామని వివరించారు. పట్టణంలోని 12వ వార్డులో 30 లక్షలతో చేపట్టిన సైడ్ డ్రెయిన్స్ నిర్మాణానికి డాక్టర్ లక్ష్మీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ దర్శి పట్టణంలో ఏడాది కాలంలో దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. త్వరలో అన్న క్యాంటీన్ కూడా ప్రారంభం




కానున్నట్టు తెలిపారు. ఇలా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా మౌలిక సదుపాయాలను కల్పించి పార్కుల అభివృద్ధి పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఆదరించాలని ఆమె కోరారు.

# 10న 'మెగా టీచర్ పేరెంట్' మీటింగ్ నిర్వహించాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 10న మెగా టీచర్ పేరెంట్ మీటింగ్‌ను జిల్లాలోని అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ, జూనియర్ కళాశాలలో ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తేసుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుండి ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు, మండల విద్యా శాఖాదికారులతో వర్చువల్‌గా సమావేశమై ఈ నెల 10న జిల్లాలో జరగనున్న మెగా టీచర్ పేరెంట్ మీటింగ్ ఏర్పాట్లుపై సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం



పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిని నిర్ధారించడానికి పాఠశాల విద్య, సమాజ భాగస్వామ్యంతో ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం భోజనం సమయం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా విద్యా శాఖాదికారి కిరణ్ కుమార్, ఆర్ఐఓ సైమన్ విక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి నియోజక వర్గ మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపిడిఓలు, మండల విద్యా శాఖాదికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి, మేజర్‌న్యూస్: ఉద్యమాల సూరీడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని, రిజర్వేషన్ల కోసం ఆయన చేసిన పోరాటపటిమ మరువలేనిదని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. మాదిగల రిజర్వేషన్ కోసం మంద కృష్ణ మాదిగ కృషి మరచిపోలేమని తెలిపారు. ఎన్నికల సమయంలో దొనకొండలో మాదిగలను ఏకం చేసేందుకు తనకు అండగా వచ్చిన మందకృష్ణ మాదిగను ఎప్పటికీ మర్చిపోలేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ యం.ఆర్.పి.ఎస్ కన్వీనర్ గూడూరి యోగేశ్వరరావు, ముండ్లమూరు తెదేపా సీనియర్ నాయకులు వరగాని పౌలు, తాతపూడి తెల్లయ్య, దొనకొండ మండల యం.ఆర్.పి.ఎస్ కన్వీనర్ యగ్గొని చిన్నయ్య, దొనకొండ మండల లైవ్ స్టాక్ అధ్యక్షులు పల్లే మణీందర్ దేవ్ తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు నూనే డేవిడ్ సన్ దర్శిటౌన్ 15వ వార్డు అధ్యక్షులు పుప్పాల సురేష్ తెలుగుదేశం పార్టీ యం.ఆర్.పి.ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు నియోజకవర్గంలోని ఎస్సీ సోదరులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ జన్మదిన వేడుకలను సోమవారం మండలంలో పలు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ప్రతినిధి జె.పి.రాజు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని చెర్లోపల్లె, అరివేముల, ఉప్పలపాడు, నల్లమడుగుల, గుంతచెన్నంపల్లె, డిజిపేట, రేగులచెలక పంచాయతీల పరిధిలో పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కటింగ్ చేసి పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ యస్సీ వర్గీకరణకు అలుపెరుగని పోరాటం చేసి సాధించి మాదిగల హృదయాలల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత మందకృష్ణ మాదిగ అని మాదిగ సోదరులు ప్రతిఒక్కరు సమన్వయంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హక్కులు సాధించుకోవాలని అన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు: ఎమ్మెల్యే కందుల

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మార్కాపురం పట్టణంలోని 12వ వార్డ్, మార్కాపురం మండలంలో రాయవరం గ్రామం, కొనకనమిట్ల మండలంలో వద్ది మడుగు గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెడలి పాంప్లెట్లు పంచి బూత్ ఇన్చార్జిలతో పై టిడిపి యాప్‌లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, కిడ్నీ కాలేయం తలసేమియా





వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలుగా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. గత వైసిపి పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా 4000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సకారం చేస్తామని అన్నారు. టిడిపి శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలిఅడుగులో ఎమ్మెల్యే ఆనందబాబు





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము లో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సోమవారం పాల్గొన్నారు. భట్టిప్రోలు(రైలుపేట)గ్రామము లోని ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి,వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని పై టిడిపి ఆప్ ద్వారా అప్డేట్ చేశారు. అనంతరంభట్టిప్రోలు మండల తెలుగుదే పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు నాయకులు మీద ఉంది. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి,ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని నా దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే ఇంకా మిగిలిపోయి ఉన్నటువంటి అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలి. బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు కుటుంబ సాధికార సారథులను వెంటనే నియమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వంగా సాంబిరెడ్డి,వేమూరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షులు వాకా ఆనంద శేషబాబు, నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు,ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాస రావు,జడ్పీ తిరువీధుల ఉదయభాస్కరి,యడ్ల జయాశీల రావు,డొక్కు శ్రీనివాసరావులు,భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సంక్షేమాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

కనిగిరి, మేజర్‌న్యూస్: సంక్షేమాభివ్రుద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సోమవారం కనిగిరి మునిసిపాలిటి పరిధిలోని 6వ వార్డు మాచవరంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్యెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కరించి కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నమన్నారు. ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమంను కరపత్రాల ద్వారా ఇంటింటి వెళ్లి తెలియజేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని యాప్‌లో నమోదు చేశారు. పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసు లురెడ్డి, యువత అధ్యక్షు లు షేక్ ఫిరోజ్, అరికట్ల బ్రహ్మారె డ్డి, బొజ్జా బ్రహ్మయ్య, తిరుపాలు, రిజ్వాన్, బాలబాబు, హజరత్ రెడ్డి, షద్రక్, దానియేలు, బత్తుల రత్తయ్య, జంషీర్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చాం నిలబెట్టుకుంటాం: ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: ప్రజలకు ఇచ్చిన మాటల్ని నిలబెట్టుకోవడమే మా ప్రభుత్వ ధ్యేయం పథకాలు కేవలం ప్రకటనలకే కాదు వాటి ఫలితాలు ప్రజల జీవితాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం పామూరు పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ పథకాలపై సమాచారం కలిగిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్లు, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, అమ్మఒడి, విద్యుత్ సబ్సిడీ వంటి పథకాలతో వేలాది మంది లబ్ధి పొందుతున్నారు. గత ప్రభుత్వం అరాచకాల నుంచి గట్టి విముక్తి కలిగిన తర్వాత ప్రజల సంక్షేమం దిశగా తిరుగుబాటు మొదలైంది. టీడీపీ కూటమి ప్రభుత్వం 161 స్థానాల్లో విజయం సాధించింది అంటే అది ప్రజల నమ్మకానికి నిదర్శనంఅని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), సయ్యద్ అమీర్ బాబు, షేక్ గౌస్ బాషా, ఆకుపాటి వెంకటేష్, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, ఆర్ఆర్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి: కలెక్టర్





సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లాలో పి.ఎం.సూర్య ఘర్ పథకము క్రింద ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకాన్ని పూర్తిస్థాయిలో ఆమలు చేయడానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డివిజనల్ అభివృద్ధి అధికారులు సంయుక్తంగా కృషి చేయాలని ఆయన చెప్పారు. పీఎం సూర్య ఘర్ కార్యక్రమం రిజిస్ట్రేషన్లు ముందంజలో ఉన్న జె. పంగులూరు మరియు నగరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులను జిల్లా కలెక్టర్ అభి నందించారు. సంతమాగులూరు, మార్టూరు, కొరిశపాడు, కొల్లూరు, బాపట్ల, వేమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సూర్యఘర్ రిజిస్ట్రేషన్లు చేయడం లో నిర్లక్ష్యంగా ఉన్నారని పద్ధతి మార్చుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డి.ఆర్.డి.ఏ ఏ.పి.ఎంలు గ్రామస్థాయిలో ఈ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో పి4 కార్యక్రమం బాగా ఆమలు జరిగిందని ఈ విషయంపై ముఖ్యమంత్రి నుండి అభినందనలు వచ్చాయని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డి.ఆర్.డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, జిల్లారవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శివ పార్వతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి ,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

## మెగా పిటిఎం 2.0 నిర్వహించాలి: కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల: మెగా పేరెంట్స్, టీచర్స్ 2.0 సమావేశం పండుగ వాతావరణంలో వేడుకగా జరపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహణపై సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. మెగా పేరెంట్స్ టీచర్స్ 2.0 సమావేశాన్ని జయప్రదంగా నిర్వహించడానికి ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులకు ముందుగా సమాచారం పంపాల న్నారు. విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచిం చారు. విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు గౌరవప్రదంగా వారిని ఆహ్వానించాలన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు అరికట్టడానికి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల జీవితాలను కాపాడటమే లక్ష్యం కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,818 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. అందులో ఒకటి నుంచి 10వ తరగతి వరకు ఒక లక్ష, 59,108 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో డిఈఓ పురుషోత్తం, ఎస్ఎస్సి ఏపీసి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, అటవీశాఖ అధికారి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

## 'మీకోసం'లో జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీలను నాణ్యతతో నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, పార్ధసారధి, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన దరఖాస్తులకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. నిబంధనల మేర ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను అందుకు గల కారణాలను స్పష్టంగా ధరఖాస్తుదారుడికి తెలియజేయాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'పదవికి వన్నె తీసుకొస్తా'

### ఏకేయూ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ నిర్మలామణి బాధ్యతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మూడేళ్ళ క్రితం ఏర్పడిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఇప్పటి వరకు వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణి సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నిర్మలామణి మాట్లాడుతూ తనపై యూని వర్సిటీ ఉన్నతాధికారులు ఉంచిన బాధ్యతను సక్రమం గా నిర్వహించడమే కాకుండా తన పదవీ కాలంలో ప్రభుత్వ నిబంధనల కులోబడి బాధ్యతాయు తంగా విధులు నిర్వహించడమే కాకుండా యూని వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ పదవికే వన్నె తెస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణిని తోటి సహచరులైన ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఓ.ఎస్డి, పూర్వపు ఏ.కే.యూ. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుత్తి రాజామోహన్‌రావు, ఏ.కే.యూ. పరీక్షల నియంత్రణ అధికారి (సి.ఈ), ఏకేయూ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సోమశేఖర, ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ తో బాటు ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి చెందిన బోధన, బోధనేతర సిబ్బంది, ప్రొఫెసర్ నిర్మలా మణి శ్రేయోభిలాషులు, స్నేహితులు, బంధు మిత్రులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

## 'సుపరిపాలన తొలి అడుగు'కు విశేష స్పందన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో "సుపరిపాలన–తొలిఅడుగు" కార్యక్రమం 10 బూత్ బిలాల్ నగర్ నందు నిర్వహించడం జరిగింది. ఇంటి ఇంటికి తిరుగుతూ ఈ సంవత్సరం జరిగిన సంక్షేమం అభివృద్ధి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, కాట్రగడ్డ రమణయ్య, అవనిగడ్డ శేషారావు, గొల్లపూడి సుబ్బారావు, ధనేకుల నాగయ్య, గొల్లపూడి కోటు, జానీ, తోపూరి శ్రీనివాసరావు, జాకీర్, గుడిపూడి అనిల్,తొగటి శ్రీను, నర్రా నాగరాజు, ఆవుల గురవయ్య, బాజీ, ఎండి జానీ, భాషా, సన్నీ తదితరులు పాల్గొని కాలనీ లో సమస్యలను అడిగి తెలుసుకోవటం మరియు కాలనీ జరగబోయే అభిరుద్ధి పనులను వివరించటం జరిగింది.

## రొట్టెల పండుగలో టిడిపి నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్:నెల్లూరులోని శ్రీశ్రీశ్రీ బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ వేడుకలో తెలుగు దేశం పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, రామకృష్ణ, బొరపాటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మత పెద్దలు రొట్టెల పండుగ విశిష్ఠతను వివరించారు.

## పాఠశాలల విలీనం పేరుతో దళితులను ప్రభుత్వ విద్యకు దూరం చేయవద్దు : కంకణాల ఆంజనేయులు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాలలను వీలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ పేరుతోటి నాణ్యమైన విద్యను అందిస్తానని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈపాటికే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూత వేయటానికి నిర్ణయం తీసుకోవడం ఆందోళనకరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల పాఠశాలలు మూత పడుతున్నాయని, ప్రతి మండలంలో పది నుంచి 15 స్కూళ్లు మూతపడుతున్నట్లు ఆయన తెలిపారు. అందులో అత్యధిక శాతం దళితులు బలహీనవర్గాల పేదల నివసిస్తున్న ప్రాంతంలోని స్కూళ్లు అని అన్నారు. హనుమంతునిపాడు మండలంలో 15 స్కూళ్ళు మూత వేస్తుండగా అందులో 12 స్కూళ్ళు దళితవాడలోనివి అని ఆయన అన్నారు. ఉన్న ఊర్లో స్కూలు మూసివేసి రెండు మూడు కిలోమీటర్ల దూరంలోని వేరే గ్రామానికి చిన్నపిల్లలు నడిచి వెళ్ళటం అసాధ్యమైన పనిని ఆ ఊరికి ఈ ఊరికి మధ్యలో అనేక వాగులు, వంకలు చెరువులు ఉంటాయని రవాణా సౌకర్యం పరిమితంగా ఉంటుందని అన్నారు. ధర్నాకు అధ్యక్షత వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, నాయకులు అన్నవరపు శేషారావు, వినోద్, విజయ్, దేవ, ఆనంద్ పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సందర్శించారు. విద్యార్థులతో సరదాగా మాట్లాడారు. పాఠశాలకు సంబందించిన మౌలిక సదుపాయల గురించి వివరాలు అడిగి తెలుసుకొని అవసరమైన వసతులను తరగతి గదులను, ఆటస్థలాన్ని మున్సిపాలిటీ గ్రాంట్స్, జడ్‌పి గ్రాంట్స్ నుండి అభివృద్ధి చేస్తానని చెప్పారు. విద్యార్థులను మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ సంధాని బాషా, భాస్కర్, నారాయణ రెడ్డి, రుషేంద్ర కుమార్, గ్రామ పెద్దలు శ్రీరాములు రెడ్డి, బ్రహ్మారెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వసతులు పరిశీలించిన ఆర్డీఓ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారత ఎన్నికల కమీషన్ అదేశాలమేరకు సోమవారం మండలంలోని పలుపోలింగ్ కేంద్రాలను వసతులను కనిగిరి ఆర్డీఓ జి.కేశవర్ధనరెడ్డి, మండల తహాశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేనుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని రేగులచెలక పోలింగ్ కేంద్రమైన స్థానిక ప్రాథమిక పాఠశాల భవనం పురాతనంగా ఉండి వసతులు లేకపోవడంతో సమీపంలోని గణేశునిపల్లె ప్రాథమిక పాఠశాల భవనంలో నూతనంగా నిర్మించిన భవనం నందు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఉన్నతాధికారుల అనుమతికి నివేదిక పంపనున్నట్లు ఆర్డీఓ తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ మండలంలో పోలింగ్ కేంద్రం పరిధిలో 1200 ఓట్ల కంటే ఎక్కువ ఉంటే అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చినట్లు అందుకనుగుణంగా మండలంలోని పోలింగ్ కేంద్రాల వసతులు ఓట్ల వివరాలు పరిశీలిస్తున్నట్లు ఆర్డీఓ, తహాశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధనరెడ్డి, తహాశీల్దార్ హుస్సేన్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వీడాలి: ఎస్పీ

### జిల్లా పోలీసు 'మీకోసం'కు 79 ఫిర్యాదులు




ఒంగోలు, మేజర్ న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వీడాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన 'మీకోసం'కు 79 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి వ్రాతపూర్వక అర్జీలను ఎస్పీ పోలీస్ అధికారులు స్వీకరించారు. కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేదింపులు, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ఫిర్యాదుదారులు అధికారులు ముందు స్వేచ్ఛగా విన్నవించారు. ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులతో మాట్లాడి ఆ ఫిర్యాదులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# దేశానికే తలమానికంగా సుపరిపాలన: జడ్పిటిసి నర్రా

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సూపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని రాష్ట్ర రెవిన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ ఆదేశాల మేరకు సోమవారం మండలములోని ఆముదాలపల్లి పంచాయతీ చింతరేవు, బెల్లంకొండవారిపాలెం లో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య నిర్వహించి ఇంటింటికివెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరాతీశారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలద్వారా ప్రతి ఇంటిలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న కానీ తల్లికి వందనం, పెన్షన్, ఒకటవతేదీన జీతాలు, అన్నా క్యాంటీన్లను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఆర్థిక వనరులు సమకూర్చుకుని అహర్నిశలు కష్టపడి ప్రభుత్వం అద్భుతమైన కార్యక్రమాలు చేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్రాకృష్ణ, బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు పచ్చవట్ల గంగరాజు, టిడిపి నాయకులు పండరబోయిన కృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు పండరబోయిన శ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షులు మరకా నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## రమణయ్యకి మంత్రి స్వామి ఘన నివాళి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పచ్చవ గ్రామంలో టిడిపి నాయకుడు తాటికొండ రమణయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం పెద్దకర్మ సందర్భంగా కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామితోపాటు కొండెపి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు జరుగుమల్లి మండలం మాజీ జడ్పిటిసి దామచర్ల పూర్ణచంద్రరావు తాడికొండ రమణయ్య చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కుటుంబానికి టిడిపి అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని మంత్రివర్యులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకుడు పి.పెదబాబు, కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు రమణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



## తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: తడి చెత్త, పొడి చెత్త వేరే వేరేగా తీసుకొని వర్మీ కంపోస్ట్ ద్వారా వాటి వల్ల ఉపయోగాలు గురించి గ్రామాల్లో ఉన్న ప్రజలకు అవగాహన తప్పనిసరిగా కల్పించాలని ఎంపీడీవో ఎంపీ రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో రోడ్డుకి ఇరువైపుల పడేసి ఉన్న చెత్తాచెదారం పరిశీలించారు. ఈ చెత్త వల్ల ఉపయోగాలు దీన్ని ఇక్కడి నుంచి వర్మీ కంపోస్ట్ వరకు పంపించాలని ఎంపీడీవో ఇంజనీరింగ్ అసిస్టెంట్ పరీక్షకు తెలిపారు. ఎక్కడపడితే అక్కడ చెత్త చదవాలని వేయకుండా డస్ట్ పిన్ను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతిరోజు ఇంటి నుంచి వచ్చే పొడి చెత్త తడి చెత్త తీసుకొని వర్మీ కంపోస్టుకు తీసుకుని వెళ్లి తద్వారా వాటి వల్ల ఉపయోగాలు గురించి తెలియపరచాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి రోగాలు వ్యాపించవని మరోసారి గుర్తు చేశారు.

## విదేశీ ఉద్యోగాల దరఖాస్తుల ఆహ్వానం

సూర్య ప్రతినిధి బాపట్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యువత కోసం కువైట్‌లో విదేశీ నియామ కాలను ప్రారంభించింది అని ఒక ప్రకటనలో తెలియజేశారు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి. ప్రణయ్. ఆంధ్రప్రదేశ్ నుండి నైపుణ్యం కలిగిన నిర్మాణ కార్మికులకు కువైట్‌లో ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఒక కొత్త అంతర్జాతీయ ఉద్యోగ నియామక చొరవను ప్రకటించాయి.24 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది, వారు సిరామిక్ ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్ లేదా సీలింగ్ పనులలో ఐటిఐ/ డిప్లొమా కలిగి ఉన్నారు, అంతేకాకుండా 3 నుండి 5 సంవత్సరాల సంబంధిత పని అనుభవం కలిగి ఉన్నారు. ఉద్యోగ స్థానం కువైట్, నెలకు కే డబ్బు డి 200, 250 (సుమారు రూ. 56,000 నుండి రూ. 70,000) మధ్య జీతం అందిస్తోంది. ఉద్యోగం 2 సంవత్సరాల ఒప్పందం కింద ఉంటుంది. వీసా ప్రాసెసింగ్, విమాన టిక్కెట్లు, వైద్య సౌకర్యాలు, ఉమ్మడి వసతి యజమాని దే బాధ్యత. ఆసక్తి ఉన్న అభ్యర్థులు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, ఐటిఐ/డిప్లొమా సర్టిఫికేట్, పని అనుభవ సర్టిఫికేట్‌ను సమర్పించాలి. అభ్యర్థులు https://naipunyam.ap.gov.in వెబ్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ , skillinternational@apssdc.inఇమెయిల్ కి పంపించవలెను మరిన్ని వివరాల కోసం హెల్ప్‌లైన్: 091-9988853335 ని సంప్రదించాలని కోరారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూలై 12, 2025.కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి



చీరాల, మేజర్‌న్యూస్: కానిస్టేబుల్ పరీక్షలు రాసి.. మంచి మార్కులు సాధించిన ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగేలా చూడాలని కానిస్టేబుల్ పరీక్షలు రాసిన అభ్యర్థులు కలిసి సోమవారం ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడికి వినతి పత్రం అందజేశారు. ఇటీవల కాలంలో జరిగిన డీఎస్సీ, గ్రూప్ 2, కానిస్టేబుల్ పరీక్షలను అనేకమంది అభ్యర్థులు చక్క గా రాశారని, అయితే డీఎస్సీ, గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు కూడా సెలక్ట్ అయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. దీని కారణంగా కానిస్టేబుల్ ఉద్యోగాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఏళ్ల తరబడి చదువుతున్న అభ్యర్థులకు ఉద్యోగాలు రాక అన్యాయం జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఇలా అనేక కానిస్టేబుల్ ఉద్యోగాలు బ్యాక్ లాక్ కింద పడిపోయే పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని డీఎస్సీ, గ్రూప్ 2, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సెలెక్ట్ అయిన ఒకే అభ్యర్థులను గుర్తించి వారిచేత అన్ విల్లింగ్ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతనే కానిస్టేబుల్ ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సుభాష్, షేక్ జామల్ బాషా, సంతోష్, రవి తేజ, సాయి కుమార్, యాసిన్, వికాస్ బాబు, కిషోర్ పాల్గొన్నారు.

## స్కాన్ సెంటర్లలో డిఎంహెచ్ఓ తనిఖీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్కాన్ సెంటర్లను బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహి ంచారు. పిసిపి ఎన్‌డిటి అమలుకు సంబంధించిన రికా ర్డులను, చట్ట పరిధిలో నిర్వహించవలసిన నిబంధనల అమలును పరిశీలించారు. స్కాన్ సెంటర్ రిజిస్ట్రేషన్ కాలపరిమితిని ఫామ్ ఎఫ్ యొక్క నిర్వహణను పరిశీలించి పిసిపి ఎన్‌డిటి సంబంధించిన హెచ్చరిక బోర్డులను సంబంధించి ప్రదేశాల లో ప్రదర్శించేటట్లుగా ఏర్పాటు చేయాలని స్కాన్ సెంటర్ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా పిసిపి ఎన్డిటి అమల్లో నిర్లక్ష్యం చూపినట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ తనిఖీలలో డాక్టర్ మనోజ్, డిప్యూటీ డెమో బి మరియమ్మ పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ జయంతి ఘనంగా నిర్వహించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జనహృదయ నేత, అపరభగీరథుడు, రైతు భాంధవుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం జన్మదిన వేడుకలను నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు విజయవంతంగా ఘనంగా నిర్వహించాలని ప్రకాశంజిల్లా వైసిపి ప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్) వైసిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముత్యాల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు అందించి ప్రజల అభిమానాన్ని పొందిన మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి అని అదేవిధంగా సంక్షేమపాలన అందించిన జగన్మోహనరెడ్డి నాయ కత్వంలో వైయస్ఆర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణం లోని పవిత్ర కళ్యాణ మండపం నం దు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ అధ్వర్యంలో జరగనున్న నియోజకవర్గ వైసిపి విస్తృతస్థాయి సమావేశానికి మండలంలోని రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలని సమావేశానికి వైసిపి అగ్రనేతలు జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఇతర నాయకులు హాజరవుతున్నట్లు ముత్యాల నారాయణరెడ్డి తెలిపారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలకూరపాడు గ్రామానికి చెందిన దివి వెంకట్రావుపై వెంకట్రావు కుమారుడు దివి చందు హత్య ప్రయత్నం కేసులో చెందుని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన ప్రకారం ఆలకూరపాడు గ్రామానికి చెందిన దివి వెంకటరావు, లక్ష్మీ కుమారుడు చందు చెడు వ్యసనాలకు బానిసై తరచూ తల్లిదండ్రుల మీద గొడవ పడుతూ డబ్బులు కోసం వేధించేవాడు అని తెలిపారు. గత నెల 12వ తారీఖున చందు తన తల్లిదండ్రులను డబ్బులు కోసం ఇబ్బంది పెట్టి వారిని కొట్టినట్లు, తనకు అడిగినప్పుడల్లా డబ్బులు ఇవ్వకపోతే చంపుతానని బెదిరించటం తో అప్పుడు నుండి చందుకు భయపడి వారి తల్లిదండ్రులు వారి బంధువుల ఇంటి వద్ద ఉండి ఈనెల మూడో తారీఖున పింఛన్ కోసం ఆరు గురుపాడు గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. అదే రోజు రాత్రి 9 గంటల సమయంలో చందు ఇంటికి వచ్చి తన తండ్రి వెంకట్ రావుతో గొడవపడి చంపాలని ఉద్దేశంతో కర్ర తీసుకొని తలపై కొట్టగా తలకు తీవ్రమైన రక్తస్రావం అయ్యి వెంకట్రావు పడిపోవడంతో వెంటనే వైద్య చికిత్స కోసం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. బాధితుడు భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందు మీద హత్య ప్రయత్నం కేసు నమోదు చేసి సోమవారం అతని ఇంటి వద్ద అరెస్టు చేసి సింగరాయకొండ కోర్టుకి హాజరు పరిచినట్లు తెలిపారు. మెజిస్ట్రేట్ ముద్దాయి చెందుకు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## జడ్పీ విద్యార్థులు ప్రతిభ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం నియోజకవర్గ స్థాయిలో ఎన్ఆర్ అండ్ పీఎం ఉన్నత పాఠశాలలో తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా పిల్లల విద్యలో తల్లి పాత్ర అనే అంశంపై నిర్వహించిన పోటీలలో వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభ చూపినట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు దేవరకొండ సరోజిని తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె.షణ్ముఖ ప్రియ ఈ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిందని, అదేవిధంగా ఎనిమిదో తరగతి చదువుతున్న కే.రాము పాటల పోటీలలో ప్రథమ స్థానం పొందారని ఆమె పేర్కొన్నారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సజ్జలను కలసిన చిట్యాల



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డిని రాష్ట్ర ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన నియామకం గురించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సుపరిపాలనతో కూటమి ప్రభుత్వం ఆదర్శం





చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఏడాదిలో సుపరిపాలన అందించి కూటమి ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమమంలో భాగంగా సోమవారం 2వ వార్డులో లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యరావుతో కలిసి ఇంటికి తిరిగారు. ప్రజల సమస్యలు విని, పరిష్కరించే ప్రక్రియకు ఇది మొదటి మెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు, రేషన్ పంపిణీ, విద్యుత్ సరఫరా, నీటి సమస్యలు తదితర అంశాలపై ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తున్నామన్నారు. వయోవృద్ధులు, మహిళలు, యువత అందరితో ముచ్చటించి వారి అభిప్రాయాలు నమోదు చేసుకుంటామని అన్నారు. పాలనలో ప్రజల భాగస్వామ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం తమ పాలనలో ప్రజలను భాగస్వాములుగా చేర్చాలని సంకల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ మద్దాళికి ఘన సన్మానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: తొలిఏకాదశి పర్వదినాన్ని పరిష్కరించుకొని స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు శ్రీధర శర్మ మరియు ధర్మకర్తల మండలి డాక్టర్ మద్దాళి మాధవరావును ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత ఆలయ తొలి ప్రధాన అర్చకుడు డాక్టర్ మద్దాళి మాధవరావు మాట్లాడుతూ ఆలయ ఉత్సవమూర్తులు ఊరేగింపు కోసం తన సొంత నిధులతో ఒంటె వాహనాన్ని, గతంలో స్వామివారికి వెండి గదను స్వామివారికి సమర్పించినట్లు తెలిపారు. శ్రీఅభయాంజనేయ స్వామి ఆశీస్సులు, తల్లిదండ్రులు స్వర్గీయ మద్దాళి వెంకటేశ్వర్లు, ధర్మపత్ని రాజమ్మ ప్రోత్సాహం, దాతల సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి పర్వదినానికి అవసరమయ్యే ఖర్చులు మొత్తం తానే భరిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్. మద్దాలి మాధవరావు, ధర్మాపత్ని ఆంజనేయదేవి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు, కమిటీ సభ్యులు అందరూ మద్దాలి వారిని కొనియాడారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందజేసి,వేతనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి నాయకులు ఖాసిం పీరా అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయము నందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఎఐటీయూసీ పిలుపు మేరకు మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆలూరి కోటయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎఐటీయూసీ నాయకులు ఖాసింపీరా మాట్లాడుతూ మరణించిన మున్సిపల్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలన్నారు. 9న దేశవ్యాప్త కార్మిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై గళం విప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, నాసర్, కిరణ్, తాజుద్దీన్, శేషయ్య, రత్తయ్య, యేసుబాబు, సామేలు, రాజ, సాల్మన్, షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా ఇన్చార్జ్ పొట్ల నరేంద్ర మాదిగ సారథ్యంలో కొండేపి నియోజకవర్గ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు మండలంలో పలు గ్రామాలలో చేపట్టారు. మండల కేంద్రమైన జరుగుమల్లిలో మందకృష్ణ మాదిగ 60 పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో ఎంఆర్పిఎస్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 369 కేసులు పరిష్కారం

### జిల్లాలోనే మొదటి స్థానంలో దర్శి సర్కిల్

### వివాదాలను వీడి సామరస్యతను పాటించాలని సూచించిన సిఐ

### గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచన



దర్శి, మేజర్‌న్యూస్: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ఉభయ పార్టీలతో మాట్లాడి పరిష్కారం చేసుకునే విధంగా చేయగా దర్శి పోలీస్ సర్కిల్ పరిధిలో 369 కేసులు లోక్‌అదాలత్‌లో పరిష్కారమయ్యాయి. న్యాయస్థానం ఆదేశాల మేరకు జిల్లా ఎస్పి ఆర్.దామోదర్ సూచనల నేపథ్యంలో డీఎస్పీ లక్ష్మి నారాయణ నేతృత్వంలో సీఐ రామారావు, పోలీస్ సర్కిల్ పరిధిలో ఉన్న మూడు పోలీ స్టేషన్‌కి సంబంధించిన సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది ప్రత్యేక చొరవ చూపారు. దర్శి కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలో 369 కేసులు ఏక సమయంలో పరిష్కారమయ్యాయి. ఇప్పటివరకు దర్శి పరిధిలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాల్లో ఒకే రోజు 369 కేసులు పరిష్కారం కావటం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా సిఐ వై.రామారావు మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలో మానవ జీవితంలో ఒత్తిడి పెరిగిపోయిందని, ఈ క్రమంలో పలువురు చిన్న చిన్న ఘర్షణలకు దిగి, పోలీస్ రికార్డుల్లోకి ఎక్కుతూ, ప్రశాంతతకు దూరమవుతున్నారని తెలిపారు. గ్రామాల్లో అందరూ ప్రశాంత జీవనం గడపాలని మన స్పర్ధలు విభేదాలను విడనాడాలని సూచించారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దీని వలన ఏదైనా వివాదం జరిగిన సందర్భంలో దీనికి కారణమైన వారిపై సకాలంలో చర్యలు తీసుకొని ఇటువంటివి భవిష్యత్తులో జరగకుండా చూసేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం అయ్యేందుకు సహకరించిన వారందరికీ సి.ఐ రామారావు ధన్యవాదాలు తెలియచేశారు.

## కంబాలదిన్నె టీడీపీ నేతలకు కరపత్రాలు అందజేసిన పువ్వాడి



పామూరు, మేజర్ న్యూస్: మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో సుపరిపాలన ఇంటింటికీ టీడీపీ కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సోమవారం టిడిపి కార్యాలయంలో ఐదు బూత్‌లకు చెందిన టీడీపీ కార్యకర్తలకు కరపత్రాలను మండల పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కస్టర్ ఇంచార్జ్ అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి రామారావు, సయ్యద్ అమీర్ బాబు, ఉప్పలపాటి హరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మన్నం రమణయ్య, యూనిట్ ఇంచార్జ్ గోళ్ళ వీరబాబు, షేక్ గౌస్ బాషా, నాగేంద్ర చారి, మండ్ల రమణయ్య, నీరు కట్టు రసూల్, ముప్పసాని శివ, ఏలూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్‌కు ఆత్మీయ సన్మానం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మంచి వ్యక్తిత్వం, పేషెంట్లు పట్లా మిత్రుత్వం,విధుల పట్లా అంకిత భావం కలిపితే డాక్టర్ విజయబాస్కర్ అని కరోనాను సైతం లెక్కచేయకుండా వృత్తిసేవలో అంకితమై మండల ప్రజలకు అయన చేసిన సేవలు వెల కట్టలేనివని పలువురు వక్తలు డాక్టర్ విజయబాస్కర్ సేవలను కొనియాడారు. సోమవారం చిన్నగంజాం ప్రాథమిక వైద్యశాల నందు జరిగిన కార్యక్రమంలో అసుపత్రి నందు సేవలు అందించిన డాక్టర్, సిబ్బందికి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయబాస్కర్ తోపాటు యుడిసి పి.బాల లక్ష్మి, ఫార్మసీ ఆఫీసర్ పి.సుశీలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ కే.శ్యాం ప్రసాద్ బాబు,ఆరోగ్య కార్యకర్త యం.పద్మజ, ఏఎన్ఎంలు కె.తిరుపతమ్మ, జె.సువార్త, కే.రమాదేవి, యం.సింగమ్మలకు డాక్టర్ పి.సాయి శ్రీచరణ్, సిహెచ్ఓ ఝాన్సీ రాణి సిబ్బంది శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 104 నోడల్ ఆఫీసర్ బ్రహ్మం, 104 డిఎం నాగేశ్వరావు, డాక్టర్ భవాని, ఆమంచి సుబ్బారావు, కుర్రి రామసుబ్బారావు, సందు శ్రీనివాసరావు, టి.జయరావు, పి.లక్ష్మీనారాయణ, రామకృష్ణ, షేక్ జిలాని, షేక్ అజాద్, ప్రతాప్, ఆసోది బ్రహ్మానంద రెడ్డి, తాళ్లూరి బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి స్టీల్ గ్రిల్స్ బహూకరణ



పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని కొండమూరు గ్రామం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానంలో అభివృద్ధిలో కార్యక్రమంలో భాగంగా దాతలు సహాయంతో స్టీల్ గ్రిల్స్‌తో రక్షణ వలయం చేశారు. కొండమూరుకు చెందిన దాతలు బొమ్మనబోయిన సుబ్బారావు వెంకటరత్నం ఆధ్వర్యంలో సిద్ది వెంకట సుబ్బారావు సహకారంతో దేవాలయంలో స్టీల్ గ్రిల్స్ అమర్చారు. తొలి ఏకాదశిని పురస్కరించుకొని భజన కార్యక్రమం ఏర్పాటు చేసుకొని తొమ్మిది రకాల పిండి వంటలతో ప్రసాదము ఏర్పాటుచేసి భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ లెజెండ్రీ అవార్డు గ్రహీత సిద్దు వెంకట సుబ్బారావు, మండల విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు (ఆచారి) వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు.

## గాలికొరిగిన చెట్టు తొలగింపు



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక యూనియన్ బ్యాంకు వద్ద సోమవారం విపరీతంగా వచ్చిన గాలికి గానుగ చెట్టు కూలిపోగా తక్షణం స్పందించిన వేటపాలెం గ్రామపంచాయతీ కార్యదర్శి బి.సురేంద్ర ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఆ చెట్టును తొలగించడం జరిగింది. ఈ కారణం చేత కొంతసేపు విద్యుత్ అంతరాయం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేంద్ర, గుమస్తా జయప్రకాష్, శానిటైజర్ మేస్త్రి కర్పూరపు సీతారామయ్య, యాద సుబ్బయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి,మేజర్‌న్యూస్: 8వ తేది మంగళవారం సబ్ స్టేషన్ మరియు లైన్ మరమత్తులు దృష్ట్యా చీమకుర్తి మండల పరిధిలోని పి.నాయుడు పాలెం, పాటిమీడిపాలెం, బండ్లమూడి. టీగుడిపాడు, వై.గుడిపాడు, పల్లామల్లి, గాడిపత్రివారిపాలెం, మంచికలపాడు గ్రామాలకు చెంది యున్న గృహ, గృహేతర, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయము 9.00 నుండి మధ్యాహ్నం. 1.00గంటల వరకు అంతరాయం కలుగుచున్నది కావున వినియోగదారులు సహకరించగలరు చీమకుర్తి విద్యుత్ శాఖ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## పదోన్నతితో ప్రజలకు ఇంకా మెరుగైన సేవలంచించాలి: ఎస్పీ

### 10మంది హెడ్ కానిస్టేబుల్స్‌కు ఏఎస్ఐలుగా పదోన్నతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: పదోన్నతితో ప్రజలకు ఇంకా మెరుగైన సేవలంచించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఉన్న ఖాళీల ఆధారంగా 10 మంది హెడ్ కానిస్టేబుల్స్‌కు అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వారికి పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. అనంతరం వారికి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి పొందడం గొప్ప విషయమని, పదోన్నతి పొందిన మీరు మరింత నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితులకు అండగా ఉంటూ వారికి త్వరితగతిన న్యాయం అందించేందుకు కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ట ఇనుమడింప చేసేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. పదోన్నతి పొందిన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీకి ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిప్యూటీ సీఎంను కలసిన అనూష

దర్శి మేజర్ న్యూస్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఏపీ మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ గోపు శెట్టి అనూష మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ స్కూల్లో అడ్మిషన్లకు పెద్ద పోటీ నెలకొందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు అనూష తెలిపారు. పాఠశాలల్లోని వసతుల గురించి డిప్యూటీ సీఎం అడిగారని ఆమె తెలిపారు మోడల్ స్కూల్లో హాస్టల్కు అదనపు గదుల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా ఉపాధ్యాయులను నియమించాలని ఆమె డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లినట్టు అనూష తెలిపారు. అనంతరం పవన్ కళ్యాణ్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో అనూష ఘనంగా సన్మానించారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరం లోని 5వ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ 5వ లైన్‌లో ఐటీసీ వారి సహకారంతో రూ. 5లక్షలతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను శాసన సభ్యులు దామచర్ల ప్రారంభించారు. ముందుగా దామచర్లకు నిర్వహకులు సాదర స్వాగతం పలికారు. ప్రారంభోత్సవం అనంతరం దామచర్ల మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఐటిసి వారు ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## 'అక్షర ఆంధ్ర'ను విజయవంతం చేయాలి

### అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేయాలి - జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నిరక్షరాస్యులైన వయోజనులను కూడా అక్షరాస్యులుగా మార్చే 'అక్షర ఆంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ఆదేశించారు. ఇందుకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో కూడిన సమన్వయ కమిటీ సమావేశం సోమవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనములో జరిగింది. వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఉల్లాస్' పథకంలో భాగంగా 2025-26 విద్యా సంవత్సరంలో 'అక్షర ఆంధ్ర' అనే ప్రత్యేక సాక్షరత కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినట్లు వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్ మోహన్‌రావు ఈ సందర్భంగా వివరించారు. 2029 సంవత్సరం నాటికి 15-59 సంవత్సరాల వయసుగల వారం దరూ చదవటం, రాయటం నేర్చుకునేలా చేయటమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని చెప్పారు. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో 1,29, 497ని అక్షరాస్యులుగా చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే వీరిని



గుర్తించినందున వాలంటీర్ టీచర్లకు అనుసంధానం చేసి అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల మధ్య అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లు, పాఠశాల భవనాలలో వీరికి బోధించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు చెప్పారు. ఆగస్టు 7 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బోధన ప్రారంభమయ్యేలా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించినందున, దీనికి సంబంధించిన వాలంటీర్ టీచర్ల గుర్తింపు, శిక్షణ కార్యక్రమాలను ప్రణాళిక మేరకు ఈ నెలలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డీఈవో కిరణ్‌కుమార్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి చీరాలే పునాది

### 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటంగా దక్కిన ఫలితం

### 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు





చీరాల, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మాదిగల ఆకాంక్షలకు మొదటి నుంచి అండగా నిలబడిన ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు అని ఏపి లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు అన్నారు. చీరాలలో విజయనగర్ కాలనీలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ మాణిక్యరావు మాట్లాడారు. ఎస్సీ సామాజిక న్యాయం కోరుతూ 30 ఏళ్ల కింద పుట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి పునాది వేసిన ప్రాంతం చీరాల అని గుర్తు చేశారు. చీరాల మండలం విజయనగర్ కాలనీ వేదికగా నడిపిన ఈ ఉద్యమం నేడు దేశ వ్యాప్తంగా నిర్మించబడి లక్ష్యాలు సాకారం అయ్యే దశకు చేరిందని చెప్పారు. ఎంతోమంది రాజకీయ లబ్దికోసం ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అవరోధాలు తెచ్చినప్పటికీ సామాజిక న్యాయం నినాదంతో ఆది నుండి విజయనగర కాలనీవాసులు పోరాడారని గుర్తు చేశారు. ఇలా ఢిల్లీ నుంచి గల్లి వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లి మాదిగల ఉపకులాలకు సమన్యాయం జరగాలంటూ చేసిన పోరాటానికి సుప్రీంకోర్టు నుంచి వచ్చిన తీర్పు మాదిగ జాతి ఎస్సీ ఉప కులాలలో చాలా సంతోషాన్ని నింపిందన్నారు. ఇక ఎస్సీ వర్గీకరణ తోనే సామాజిక న్యాయం దక్కుతుందని మొదట నమ్మిన వ్యక్తి చంద్రబాబు నాయుడని రాష్ట్రంలో ఉద్యోగాలు, ప్రమోషన్లు ఇలా అన్ని రంగాలలో ఎస్సీ రిజర్వేషన్ అమలవుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, విజయనగర్ కాలనీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఘనంగా సాయి పాదసేవలు

### కుటుంబ సభ్యులతో కంది రవిశంకర్ ప్రత్యేక పూజలు


నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్‌కు చెందిన చదలవాడ గ్రామంలో అహ్లాద వాతావరణంలో నిర్మించిన సాయి విష్ణువిల్లాస్‌లో ఏర్పాటు చేసిన సాయిబాబా దేవస్థానంలో సోమవారం ఘనంగా సాయి పాద సేవలు కార్యక్రమం నిర్వహించారు. తొలుత మహరాష్ట్రంలోని సాయిబాబా దేవస్థానం నుండి తీసుకువచ్చిన సాయిబాబా పాదకులను పల్లకీలో అమర్చి సాయివిష్ణు విల్లాస్ ముఖద్వారం నుండి శంకర్ గ్రూపు అధినేత కంది రవిశంకర్ కుటుంబసభ్యులతో దేవస్థానం వరకు మోసారు తదుపరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు ప్రదర్శించిన కోలాటం పలువుర్ని ఆకట్టుకుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి పొన్నూరి శ్రీనివాసరావు, ఒంగోలు సంతపేట సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు ఆళహరి చెంచలరావు, చదలవాడ సర్పంచ్ దాసరి వరప్రసాదరావు, ఉపసర్పంచ్ కోడే సుబ్బారావు, ఒంగోలుకు చెందిన పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో పీర్ల మిలాఖత్

### అమ్మవారి శాల వద్ద సలాం అందుకున్న తూర్పు పాలెం, పడమటి పాలెం పీర్లు

పొదిలి, మేజర్‌న్యూస్: పీర్ల మిలాఖత్ కార్యక్రమాన్ని సోమవారం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తొలుత స్థానిక పడమటి పాలెం, తూర్పు పాలెం పీర్ల చావిడి నుండి పీర్లను మేళ తాళాలు , డప్పు వాయిద్యాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరంస్థానిక అమ్మవారి శాల వద్ద మెయిన్ రోడ్డుపై పడమటిపాలెం, తూర్పు పాలెం, విశ్వనాధపురం పీర్లు సలాం అందుకున్నాయి. ఈ కార్యక్రమంలో కుల మతాలకతీతంగా వేలాదిమంది ప్రజలు పాల్గొని పీర్లపై తమలపాకులు, బొరుగులు వేసి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అల్విదా పాడు కుంటూ విషాదంతో పీర్లను స్థానం చేయించడం కోసం స్థానిక పెద్ద మసీదు వద్ద ఉన్న వాయి వద్దకు తరలించారు. పీర్ల మిలాఖత్ ప్రశాంత వాతావరణంలో జరగడంతో మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐటీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై వివేమన సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి





సూర్యా ప్రతినిధి బాపట్ల: అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 55 మంది అర్జీ దారులు తమ సమస్యలను ఎస్పీకి విన్నవించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, ఆస్తి తగాదాలు, స్థల వివాదాలు ఇతర పలు సమస్యలపై వచ్చిన ప్రజల అభ్యర్ధనల ను ఎస్పీ కూలంకషంగా విని, అర్జీలను పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి అర్జీ దారుల సమస్యలను త్వరితగతిన చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను నిర్దేశిత గడువు లోనే సంతృప్తికర రీతిలో పరిష్కరించాలన్నారు. పునరావృత అర్జీలు రాకుండా శాశ్వత పరిష్కారాలు చూపాలని స్పష్టం చేశారు. అర్జీలను పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, చీరాల డిఎస్పీ మోయిన్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వైసిపి ఇన్చార్జి అన్నాకు తిరుపతిరెడ్డి కృతజ్ఞతలు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జాయింట్ సెక్రెటరీగా నియమితులైన బట్టగిరి తిరుపతి రెడ్డి సోమవారం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబును వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబుకు బట్టగిరి తిరుపతి రెడ్డి పూల మాలలు వేసి సన్మానించారు. అనంతరం బట్టగిరి మాట్లాడుతూ తనను రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమించేందుకు కృషి చేసిన అన్నా రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎంతో అభిమానం, నమ్మకంతో పెద్ద బాధ్యతను అప్పజెప్పిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఋణ పడి ఉంటానని, అలాగే పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బాలమురళీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి, మాజీ జడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తగిన న్యాయం చేయండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళిత రైతు జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గడ్డం సునీల్ కుమార్ బాబు ను కలిసి,పోలీస్ మరియు రెవెన్యూ అధికారులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు లో యన్నం సురేష్ విలేకరులతో మాట్లాడుతూ పెసర్లంక గ్రామంలో నాకు ఉన్నటువంటి పొలంలో అగ్రవర్ణానికి చెందిన పలువురు రైతులు నాపై దాడి చేసి నా పొలాన్ని అక్రమముగా ఆక్రమించి పొలం మధ్యలో కూడా రోడ్డు వేశారన్నారు. దీనిపై గతంలో రెవెన్యూ మరియు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ను ఆశ్రయించగా ఎస్సీ కమిషన్ తక్షణమే స్పందించి అప్పటి ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పొలా న్ని పరిశీలించి పొలంలో అక్రమంగా పొలాన్ని ఆక్రమించి రోడ్డు వేయటాన్ని గుర్తించి అధికారుల తీరును తప్పుపట్టారు. తక్షణమే రోడ్డు తొలగించి రోడ్డు వేసిన నిందితులపై కేసు నమోదు చేయండి అని అధికారులను ఆదేశిం చారన్నారు. అనంతరం రెవిన్యూ అధికారులు రోడ్డును తొలగించారన్నారు. అడ్డగిం చిన నాపై నా కుటుంబ సభ్యులపై దాడి చేశారని దీనిపై అనేకమార్లు పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోగా అధికారులే నన్ను నా కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారని,నా పొలంలో అక్రమంగా వేసిన రోడ్డు తొలగింపు చేయమని మరియు నిందితులతో పాటు అధికారులు వలన నాకు ప్రాణహాని ఉన్నదని నాకు ప్రాణ రక్షణ కల్పించండి అని జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గడ్డం సునీల్ కుమార్ బాబు ను కలిసి ఫిర్యాదుచేయగా వెంటనే స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల జిల్లా ఎస్పీలకు పొలంపై ఉన్న వివాద మును పరిశీలించి 15 రోజుల లోపు రిపోర్టును జాతీయ ఎస్సీ కమిషన్ కార్యాలయానికి పంపవలసిందిగా ఆదేశాలు జారీ చేశారని సురేష్ తెలిపారు.



## పాఠశాలకు విద్యా విషయిక సామగ్రి అందజేత

అద్దంకి, మేజర్ న్యూస్:రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో పుట్టంరాజు శ్రీ రామ చంద్రమూర్తి పుట్టినరోజు సందర్భంగా, వారి సౌజన్యముతో, తిమ్మాయ పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు =ం.7500/- విలువ చేసే విద్యా విషయిక సామాగ్రి సోమ వారం అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పురుషోతమ్మ మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి తను పుట్టి పెరిగిన తిమ్మాయపాలెం లోని పాఠశాలలకు సహాయం చేయటంలో ముందుంటారని పేర్కొన్నారు. ముఖ్య అతిధిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి - 2 అనంతు శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలకు పెద్దమనసుతో పుట్టంరాజు అవసరమైన అన్ని పుస్తకాలు ఇస్తున్నందుకు కృత్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంట్యాల గంగాధరరావు మాట్లాడుతూ గతంలో తమ హైస్కూల్ కి కూడా చాలా పెద్ద మొత్తంలో సహాయం చేశారని, సేవా కార్యక్రమాలలో పుట్టంరాజు ముందుంటారని పేర్కొన్నారు. శ్రీరామచంద్ర మూర్తి మాట్లాడుతూ తను ఉద్యోగం చేస్తున్నప్పటినుండి తమ ఇంటిలోని శుభకార్యక్రమాలను పాఠశాలలో సేవా కార్యక్రమాలుగా చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్యదర్శి బాచిన శివధర పూర్ణచంద్రరావు, అలహరి హరిప్రసాద్, ట్రెజరర్ గురు శేఖర్, మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, చుండూరి మురళీసుధా కరరావు, పువ్వాడ రామ కోటేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, కొల్లా భువనేశ్వరి, తమ్మన శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు కోవి మల్లిఖార్జునరావు, మలాది కోటేశ్వ రరావు, గాదె అంకయ్య, పి. నాగమణి, సీ ఆర్ పీ రమేష్, విద్యా కమిటీ ఛైర్మన్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్ర మం అనంతరం బర్డే కేక్ కట్ చేసి శ్రీరామ చంద్రమూర్తి, శైలజా దంపతులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## బైక్ ర్యాలీ నిర్వహించిన కార్మిక సంఘాలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: జులై 9 సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ బాపట్లలో సిఐటియు ఏఐటియుసి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. ఈ బైక్ ర్యాలీ చీలు రోడ్ నుంచి ,అంబేద్కర్ విగ్రహం, రథం బజార్ ,రైల్వే స్టేషన్ మీదగా పాత బస్టాండ్ చేరుకుంది. ఈ ర్యాలీలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ,అవుట్సోర్సింగ్ ,టైం స్కేల్ ,ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ లో జరిగిన ముగింపు కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా మార్చే పద్ధతుల్లో కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని దీని ప్రకారం 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటలు, కార్మిక చట్టాలు అమలు చేయకుండా యజమానులకు అనుగుణంగా చట్టాల్లో మార్పు చేశారని ,రెగ్యులర్ పోస్టుల స్థానంలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు నియమిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ 9వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు కార్మికులు మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సింగరకొండ ,సిఐటియు నాయకులు కే శరత్ ,కుమార్, రవి కిరణ్, బాబు ,ఓ లక్ష్మణ్, రత్నం ,తదితరులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకల్లో కాంగ్రెస్ నేతలు పూజలు




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మల చెరువు మొహరం వేడుకల్లో ఖాసీం స్వామి దర్గాని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆదివారం మొహరం పండుగ సందర్భం గా ప్రకాశం జిల్లా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలో జరిగిన బడే శరగత్ కార్యక్రమంలో ఖాసీం స్వామి దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షేక్ సైదా, రాష్ట్ర అసంఘటిత కార్మిక సంఘం అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పాలపర్తి విజేశ్ రాజ్, కొండేపి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు రెహనా భాను, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ షంషేర్ ఆలీ, షేక్ మహబూబ్ అలీ, మార్కాపురం, పొదిలి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, ముల్లా జిల్లాని, కొనకనమిట్ల, పొదిలి, తర్లుపాడు, మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మానియేల్, కొట్టు వరప్రసాద్ బాబు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ అలీ, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్ల ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, కాంగ్రెస్ పార్టీ బృందానికి సాంప్రదాయ పద్ధతిలో మేళతాలతో, డప్పు వాయిద్యాలతో, బానసంచా కాల్పులతో ఊరి చివరి నుంచి సాదరంగా స్వాగతం పలికి కాశిస్వామి దర్గాకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న రోజుల్లో దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ షర్మిల రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆ దేవుని ప్రార్థించినట్లు సైదా తెలిపారు.

## ఎస్టీ యానాధులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎస్టీ యనాధులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏకశిరి నరసింహారావు అన్నారు.కర్లపాలెం రెవెన్యూ కార్యాలయంలో కొత్తనందయపాలెం సీతానగరం ఎస్టీ కాలనిలో ఉంటున్న ఎస్టి యనాదులు మాకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహశీల్దార్ షాకిర్ పాషాకు అర్జి అందజేశారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ గత 30,40సంవత్సరాల క్రిందట యస్.టి యానాదులైన మాకు ప్రభుత్వం వారు మమ్ములను గుర్తించి 35 కుటుంబాల వారికి ఇళ్ళ స్థలములు ఇచ్చి మాకు ఇళ్ళు కట్టటం జరిగింది. ఆ కుటుంబాలలో ఒక్కొక్క ఇంటిలో రెండు కుటుంబాలు ఉంటున్నారు. ఆ ప్రక్కనే ఉన్న ప్రభుత్వం భూమి అయిన ఎసైన్డ్ ల్యాండ్లో యస్.టి. యానాదులమైన మేము 6,7 సంవత్సరాల నుండి ఆ స్థలంలో నివాసముంటున్నాము.పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలోని ఆస్థలమును సర్వేచేయంచి మాకు న్యాయం చేయవలసినదిగా కోరుచున్నామని నాయకులు ఏకశిరి నరసింహారావు,కె.శ్రీనివాసరావులు తెలిపారు.

## వర్గీకరణకు ఎనలేని కృషి చేసిన మందకృష్ణ మాదిగ

కర్లపాలెం, మేజర్ న్యూస్.ఏబిసిడి వర్గీకరణకు మందకృష్ణ మాదిగ ఎనలేని కృషి చేశారని మాదిగ నాయకులు గోన ప్రభాకర్ అన్నారు.కర్లపాలెం రాజీ వ్ నగర్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడు కలు నిర్వహించారు.గ్రామస్తులు మల్లెల చిన్నోడు, కిరణ్,దిలీప్ కుమార్, రాజా ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కుమ్మరి కుంట దాసు, రాజీవ్ నగర్ యువకులుకే సురేంద్ర, చిన్న బాబు, లక్ష్మయ్య, మహేష్, వంశి, జోసెఫ్, సంతోష్, లాజర్, శామ్యూల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# 'సుపరిపాలన తొలి అడుగు'లో ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: అభివృద్ధిలో ప్రజల్ని కూడా భాగస్వాముల్ని చేసినపుడే సానుకూల ఫలితాలస్తాయని ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. యర్రగొండపాలెంలోని 18, 19 వార్డుల పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎరిక్షన్ మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని సత్వరమే పరిష్కరించడం లక్ష్యంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి రూపకల్పన చేశామని తెలిపారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి, వాటిని పరిష్కరించాల్సిందిగా అధికారులకు సూచించారు. రాష్ట్రాన్ని



పేదరికం నుండి విముక్తి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పి4 కార్యక్రమానికి రూపకల్పన చేసిందన్నారు. అదే సమయంలో గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఇప్పటికే ప్రకటించిన విజన్ 2047, పి4 కార్యక్రమాల ప్రకారం వచ్చే నాలుగేళ్లలో రాష్ట్ర జీడీపీని 15శాతం అభివృద్ధి సాధించేలా ప్రణాళికలు రాష్ట్ర కూటమి ప్రభుత్వం రచిస్తుందని అన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్, పర్యాటక రంగాల ఆదాయం పెంచేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం సమాజంలోని అసమానతలను నిర్మూలించడం కోసం ఈ ప్రాంతానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పేదరిక నిర్మూలనలో భాగస్వాములు కావాలని ఇంచార్జీ పిలుపునిచ్చారు.



## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

**- జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ శ్యామలకాశిరెడ్డి**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రజాసేవకే అంకితమై ఉందని జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ శ్యామలకాశిరెడ్డి చెప్పారు. సోమవారం మండలంలోని కంకణపాడు గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంకణపాడు గ్రామంలో పలు పథకాల లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును పాలల్లో అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఉంటున్నాయో లేదా అనే విషయాలపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంటింటి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, తెలుగుదేశం మండల నాయకులు కొండు విజయభాస్కర్ రెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి (పైలట్), లక్ష్మీనారాయణ సాల్మన్ రాజ్, పుల్లారెడ్డి వెంకటేశ్వర్లు, చిట్టి నరసింహారావు, కామిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి చేయూత అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యాభివృద్ధికి సహకారం అందించి విద్యార్థుల సంక్షేమానికి కృషిచేయడం అభినందనీయమని పలువురు అధికారులు, నాయకులు అన్నారు. మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన పాఠశాల పూర్వవిద్యార్థులు చల్లామాల్యాద్రి కుమారులు చల్లా మనోజ్, చల్లా మధులు విద్యార్థులకు నోటుబుక్స్, జామెంట్రీబాక్సులు, రాత పుస్తకాలు, పెన్నులు తదితర విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన మౌళికవసతులు కల్పించడం అందులో భాగంగా విద్యార్థుల చదువుకు స్టడీమెటీరియల్ అందించడం అభినందనీయమని దాతలు చల్లాబ్రదర్స్‌కు అభినందనలు తెలుపుతున్నట్లు అదేవిధంగా విద్యార్థులు కష్టపడి చదువుకుని గ్రామానికి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.హరిబాబు, దాతలు చల్లా బ్రదర్స్, వెలుగు ఎపియం లక్ష్మీనారాయణ, నాయకులు చావా సుబ్బయ్య, చావా జయరాములు, పియంసి ప్రతినిధులు, వెలుగు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బాలికలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్ఐ కె.మాధవరావు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిష ఉన్నత పాఠశాలో సైబర్ నేరాలు బాలికల సంబంధిత నేరాలపై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్ఐ కె.మాధవరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని పాఠశాల ఆవరణంలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుంటే తగిన సమాచారం పోలీసు సిబ్బందికి అందించాలని యువత డ్రగ్స్ కొకైన్ మత్తు పదార్థాల బారిన పడి ఎక్కువ మంది చెడిపోతున్నారని మంచి చదువులు చదివి మన ఊరికి మన పాఠశాలకు మన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో సంక్షేమ ఫలాలు: బొమ్మిడి రామకృష్ణ





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఎనలేనిదని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం నిజాంపట్నం కాపులకాలనీలో పర్యటించి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలంలో అందించిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని నిరుపేదలు లేని సమాజస్థాపనె ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం అని ఉద్ఘాటించారు. పి 4 విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టి పేదలను ఆదుకునే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్థానిక ప్రజలకు బొమ్మిడి రామకృష్ణ తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం బాధ్యతతో సాహిత్యంగా వ్యవహరించడం వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని దాని నుంచి బయటపడేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెరైన్ బోట్లు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నరసింహ మూర్తి నాయుడు, నాయకులు ఇమ్రాన్ ఖాన్, బొమ్మిడి నరసింహా రావు, నాగరాజు, రమణ, పఠాన్ ఉమర్‌న్, నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఇసుక అక్రమార్కులపై వేటపాలెం ఎస్సై జనార్ధన్ ఉక్కు పాదం మోపుతున్నారు. సోమవారం మండల పరిధిలోని విగ్నేశ్వర కాలనీ వద్ద అక్రమంగా ఎలాంటి అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్‌ను వేటపాలెం ఎస్సై జనార్ధన్ మెరుపు దాడి చేసి ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌ను అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లా



ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మండల పరిధిలో రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై తమకు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు.

## భాజపా అద్దంకి పట్టణ కమిటీ ఎన్నిక

అద్దంకి మేజర్ న్యూస్. భారతీయ జనతా పార్టీ అద్దంకి పట్టణ నూతన కమిటీ ఎన్నిక సోమ వారం జరిగింది. బంగ్లా రోడ్డులోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో బాపట్ల జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.



అధ్యక్షులుగా షేక్ కాలేషా బాబు విరాట్, ప్రధాన కార్యదర్శులుగా కొత్తమాసు నాగరాజు, చేబ్రోలు విధ్యాసాగర్ ఉపాధ్యక్షులు గా గుర్నాధం వెంకటేశ్వర్లు, పదిరి నాగులు, గ్రంధిరామారావు, సెక్రటరీలుగా బొగ్గవరపు వెంకటేశ్వర్లు, స్వర్ణ శివసుబ్రహ్మణ్యం ఎన్నుకోబడ్డారు.

**పార్టీలో చేరికలు...**

బాపట్ల జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు ఆధ్యర్యంలో అద్దంకి నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీలో భారి చేరికలు జరిగాయి. కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమయం కేటాయించి పార్టీకోసం పాటుపడాలని సూచించడం జరిగింది. అద్దంకి నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ చేసే కార్యక్రమాల దృష్ట్యా ఆక్షర్షితులై బిసి సంఘం నాయకులు గాలం ప్రభాకర్ జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. బంగారు బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ నాయకులు పర్చూరి శ్రీనివాసరావు, జాగర్ల మూడి యలమందరావు, మంచెళ్ళ లక్ష్మీ సుబ్రహ్మణ్యం, జవ్వాజి నాగమల్లి, మంగమూరి సురేష్, అద్దంకి మండల అధ్యక్షులు ఈదా చిన శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రుద్రపోతురాజు, మండల సెక్రటరి నూర్ పాల్గొన్నారు.



## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని బైకు ర్యాలీ

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 9వ తేదిన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం టంగుటూరులో వామపక్ష నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకురావడం దుర్మార్గపు చర్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాము, వి.మోజస్, హేతువాద సంఘం నాయకులు కాలీషా బేగ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లాలో శ్రీనిధికి రూ.214 కోట్లు రుణాలు మంజూరు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పొదుపు సంఘాల మహిళలకు శ్రీనిధి క్రింద జిల్లాలో 214 కోట్లు మంజూ అయ్యాయని మండలాలలో ఎన్పీపఎ కింద పోవడం వల్ల ఈ రుణాలు ఇవ్వలేకపోతున్నామని జిల్లా శ్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం.ఉదయ్ కుమార్ తెలిపారు. సోమవారం వెలుగు కార్యాలయంలో వివోఏలకు నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి వెలుగు ఏపీఎం విజయ్ కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం ఎం.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 38 మండలాలు గాను 27 మండలాలలో 20 లక్షలకు పైగా ఎన్పిఏ ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. 20 లక్షలు ఎన్పిఏ దాటిన వారికి శ్రీనిధి రుణాలు ఇవ్వలేక పోతున్నామన్నారు. మండలంలో గాదె పాలెం, రమాబాయి వివోఏలు ఎన్పిఏలో ఉన్నాయన్నారు. స్పందిం చకపోతే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరిం చారు. సమావేశంలో శ్రీనిధి మేనేజర్ ఎం.శ్రీనివాసరావు, ఎపిఎం విజయ కుమారి, సీసీలు సుధాకర్, రామారావు, ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతిని నేతలు జయప్రదం చేయాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు మండల ఆఫీస్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారని మండల కన్వీనర్ జంపని వీరయ్య చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపిటిసి నెంబర్లు జడ్పిటిసిలు, కార్యకర్తలు అందరూ హాజరై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్ఆర్ జయంతి వేడుకలు జయప్రదం చేయాలని తెలిపారు.

# స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ క్యాప్సూల్ కోర్స్ ప్రారంభించిన ఎస్పీ






సూర్య ప్రతినిధి బాపట్ల: పోలీస్ విధులలో డ్రైవర్ బాధ్యత కీలకమైనదని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీస్ వాహన డ్రైవర్లకు నిర్వహించే డ్రైవర్ ప్రొఫిషియెన్సీ స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ క్యాప్సూల్ కోర్స్ ను సోమవారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించారు. శిక్షణలో భాగంగా ప్రదర్శించిన వాహన విడిభాగాలను ఆయన పరిశీలించారు. అధునాతన డ్రైవింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ప్రమాద నివారణ సాంకేతికతలు, వాహనాల నిర్వహణ, వీవీఐపీ కాన్వాయ్ ప్రోటోకాల్స్ పాటించడం, అత్యవసర పరిస్థితులలో డ్రైవర్లు మరింత భద్రంగా, వృత్తిపరమైన పరిపక్వతతో విధులు నిర్వహిం చేందుకు అవసరమైన నైపుణ్యాలను మెరుగు పరచడం వంటి అంశాలపై ఈ కోర్సు ద్వారా శిక్షణ ఇవ్వబడుతుంది. ఈనెల 7 నుండి 10 వరకు నాలుగు రోజుల పాటు పోలీస్ డ్రైవర్లకు ఈ కోర్సు నిర్వహించబడుతుంది. సిబ్బందిని రెండు బ్యాచ్‌లు గా విభజించి, ఒక్కో బ్యాచ్‌కు రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. సోమవారం నిర్వహించిన శిక్షణ తరగతిలో 40 మంది పోలీస్ డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రధానంగా మానవ తప్పిదాలు వాహన నిర్వహణ లోపాల వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. వాహనాల పనితీరు, బ్రేక్‌లు, టైర్లు వంటి అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి డ్రైవర్ తన వాహనం పరిస్థితిని సరిగ్గా తెలుసుకొని, వాహనం ఎంత వేగంలో నడపాలో స్పష్టంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలీస్ విధులు ఎప్పుడు ఏ విధంగా ఉండబోతున్నాయో ముందుగానే ఊహించలేమని, అత్యవసర పరిస్థితులలో, సుదూర ప్రాంతాలకు అధికారులను, సిబ్బందిని తీసుకెళ్లవలసి వచ్చినప్పుడు వాహనాన్ని ఎక్కువసేపు నడపడం వలన అలసట కలగవచ్చని, నిద్రమత్తులోకి జారుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. అటువంటి సమయంలో వాహనం లో ఉన్న అధికారికి విషయం తెలిపి, తక్షణం విశ్రాంతి తీసుకోవాలన్నారు. నిద్రమత్తులో వున్నప్ప టికీ వాహనం నడపగలమనే ఓవర్ కాన్ఫిడెన్స్ ప్రమాదకరమని గుర్తించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు మనం పాటించినా, ఎదుటివారు పాటించకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరగవచ్చని, అందువల్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సాధారణ మనిషి రెండు కన్నులతో చూస్తే, పోలీస్ వాహనం నడిపే డ్రైవర్ నాలుగు కన్నులతో చూసేంత అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు. ముందు, వెనుక, చుట్టూ పర్యావరణాన్ని గమనిస్తూ వాహనం నడపాలన్నారు. వాహనా లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, మంచి పనితీరులో ఉంచుకోవాలని, ఏదైనా రిపేర్ అవసరమైతే వెంటనే చేయించుకోవాలన్నారు. మీపై ఆధారపడే కుటుంబ సభ్యులను గుర్తుంచుకొని అప్రమత్తంగా వాహనం నడపాలన్నారు. మీ వాహనంలో ప్రయాణిస్తున్న అధికారిని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చే బాధ్యత డ్రైవర్ పై ఉందన్నారు. జిల్లాలోని పోలీస్ వాహన డ్రైవర్లకు సురక్షితంగా వాహనాలను నడిపించేం దుకు రెండు రోజుల పాటు ప్రొఫిషియెన్సీ స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ క్యాప్సూల్ కోర్స్ నిర్వహించబడు తోందని, ఇందులో సూచించిన మెళకువలను అంకి తభావంతో నేర్చుకొని ఆచరించాలని సూచించారు. ఏ.ఆర్.డి.ఎస్.పి పి.విజయ సారధి, బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాను వెంకట రంగారావు, ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సిడిపిఓకు అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె నోటీసు

కనిగిరి, మేజర్‌న్యూస్: సంఘటిత, అసంఘటిత కార్మికుల ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న జరుగు దేశవ్యాప్త కార్మిక సమ్మెలో అంగన్వాడీ కార్మికులు పాల్గొంటున్నట్లు కనిగిరి ప్రాజెక్ట్ అధికారికి సోమవారం ఎఐటియుసి కార్మిక సంఘం నేతలు సమ్మె నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకురాలు దంతులూరి దీపిక మాట్లాడుతూ కేంద్రం కార్మికులు సాధించిన చట్టాలను 4 కోడ్లుగా మార్చి వారి హక్కులను హరిస్తూ పదిహేను సంవత్సరాల నుంచి సమస్యలపై పరిష్కారం చూపకుండా ప్రభుత్వ ఉద్యోగులను, కార్మికులను, ఔట్ సోర్సింగ్, అంగన్వాడీ, ఆయాలు, నూతన సిపిఎస్ పెన్షన్ విధానాలు, ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ వారికి దారాదత్తం చేస్తూ కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించడం పరిశ్రమలను మూసివేయడం అన్యాయమన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విధి విధానాలకు వ్యతిరేకంగా బుధవారం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అంగన్వాడీ కార్మికులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని దీపిక పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యు.కుమారి, ఎ.శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



## అయినముక్కలలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అయిన ముక్కుల గ్రామంలోయర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ఎస్సీ పాలెం నాయకులు దర్శనం పెద్ద యేసయ్య, న్యాయవాది దర్శనం సుధీర్ బాబు, దర్శనం బద్రి, భవనాసి బాల యేసు, దర్శనం కాలేబు, దుగ్గిపోగు బెంజిమెన్ నాయకత్వంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం యువకులు మహిళలు ఉత్సాహముతో ఉరకలు వేస్తూ ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు, అభివృద్ధి సంక్షేమం గురించి తెలియపరచి కరపత్రాలు పంచి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లిన టిడిపి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల ఎంతగానో ఉపయోగపడుతున్నాయని దీంతో లబ్ధిదారులే హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎలకపాటి బాబు, దర్శనం చెంచునాగులు, దర్శనం నాగయ్య, దర్శనం చినబాబు, దర్శనం చంటి మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల నటరాజ్ సెంటర్ నందు ఎమ్మార్పియస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దోర్నాలలో ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు సింగా ఎర్రభూషి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి. హారిక ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మార్పియస్ నూతన జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒక కుల ఉద్యమంతో ప్రారంభమైన ఉద్యమం అన్ని కులాలకు బాసటగా నిలిచిందని సమాజంలోని అన్ని వర్గాలకు వారి వారి హక్కులను సంబంధించి నటువంటి పోరాటాలు చేయుటకు మార్గం చూపిందని ఈ దిశగా అన్ని కులాలు ప్రస్తుతం ఉద్యమాల వైపు వారి హక్కుల వైపు నడుస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వం ద్వారా అట్టడుగు వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. అంటే ఎమ్మార్పీఎస్ ఉద్యమమే కారణమని చెప్పక తప్పదు. రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్లు, ఆరోగ్యశ్రీ సేవలు, వికలాంగులకు పింఛన్లు అందుతున్నాయి. అనంతరం ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని ఎమ్మార్పియస్ నాయకులు, కటికల దానం మాదిగ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## పశుగ్రాసాల ద్వారా పశు ఉత్పత్తి పెంపొందించవచ్చు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పశు పోషకులు వ్యవసాయ భూములో పశు గ్రాసాలను పెంచి పశువుల ఉత్పత్తి ఉత్పాదకత పునరుత్పత్తి పెంపొందించడం ద్వారా రైతులలో ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని పశుసంవర్ధక సంయుక్త సంచాలకులు బి.రవి అన్నారు. సోమవారం రంగాయపాలెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పశుగ్రాస వారోత్సవాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాడి రైతు ఉన్న భూమిలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఏక బహు వార్షిక పశుగ్రాసాలను సాగు చేసి పశువులకు మేతగా అందించినట్లయితే పశువుల ఉత్పత్తి ఉత్పాదకత పునరుత్పత్తి పెంపొందించవచ్చని దీని ద్వారా రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించ వచ్చు అన్నారు. ఒంగోలు డివిజనల్ ఉప్పు సంచాలకులు డాక్టర్ ఎన్ జగత్ శ్రీనివాస్ పశుగ్రాసాల వర్గీకరణ గురించి వివరించారు. త్రాగుంట ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు బి బసవ శంకర్రావు మాట్లాడు తూ 50 శాతం రాయితీపై సమీకృత దాన 40శాతం రాయితీపై గడ్డి కత్తిరించే యంత్రాలు సరఫరా చేస్తున్నామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం ఈతముక్కల అల్లూరు పశు వైద్యాధికారులు కే.ప్రశాంతి, అమూల్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ఘర్ పథకంతో ప్రతి ఇంటా వెలుగులు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రతి ఇంటా సూర్య ఘర్ పథకంతో వెలుగులు నిండాలని, పథకాన్ని సద్వినియోగం చేసుకుని భావితరాలకు ఆరోగ్యకర పర్యావరణాన్ని వారసత్వ సంపదగా అందిచేలా వివోఏలు తమ పరిధిలోని లబ్ధిదారులకు దిశానిర్దేశం చెయ్యలని మండల ఏపిఏమ్ సుబ్బారావు పిలుపునిచ్చారు. సోమవారం మండల వెలుగు కార్యాలయంలో డిఆర్డి ఆధ్వర్యంలో గ్రామ సంఘ వివోఏలకు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ఎంపిడిఓ జి.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పిఎం సూర్య ఘర్ పథకాన్న మహిళ గ్రూపులో ఉన్నటువంటి అర్హత కలిగినటువంటి వారు అందరూ ఉపయోగించుకోని తమ జీవనోపాధి మెరుగు పర్చుకోవాలన్నారు. ఎపిఎమ్ సుబ్బా రావు మాట్లాడుతూ ఈ పథకం కింద రూ.2లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ.78వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ.20 వేలు లబ్ధిదారు వాటా పోనూ మిగిలిన మెత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చ న్నారు. నాలుగైదేళ్లలోనే పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుందని, 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ పొందొచ్చని తెలిపారు. అవసరాలకు సరిపో యాక, మిగిలిన సౌరవిద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందొచ్చన్నారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షురాలు శారదమ్మ, సీసీలు శ్రీలక్ష్మి, మాధవి, వివోఏలు, వివో అధ్యక్షులు పాల్గొన్నారు.



## 'సుపరిపాలన తొలి అడుగు'లో తిరుపతిరెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం యస్‌సి కాలనీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సోమవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువచ్చి అటు అభివృద్ధి ఇటు సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న మన జాతీయ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రగతి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, గాయం సుబ్బారెడ్డి, వీరనారాయణ బుజ్జి, ఇర్మియా, సుధాకరరెడ్డి, అక్కిరెడ్డి, సురేష్ ప్రభుదాస్, డేవిడ్, సుకుమార్, కోటేశ్, సునీల్, ప్రభాకర్ పాల్గొన్నారు.

# కె.వి పాలెం ప్రజలకు త్వరలో తొలగనున్న తాగునీటి ఇక్కట్లు

## పనులను అధికారులతో కలసి పరిశీలించిన చీమకుర్తి జడ్పిటిసి వేమా



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం పశ్చిమ, దక్షిణ 19గ్రామాలకు త్రాగునీటి కోసం తలమానికంగా అప్పటి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కూనంనేని వారి పాలెం తాగునీటి పథకం ద్వారా కొన్ని గ్రామాలకు అరకొ రగా నీరందుతూ దిగువ గ్రామాలైన మువ్వవారిపాలెం, కె.వి పాలెం, ఏలూరువారి పాలెం గ్రామాలకు గత 15 ఏళ్లుగా చుక్కనీరు రాక త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో జిల్లా ప్రజా పరిషత్తు నిర్వహణలో ఉన్న త్రాగునీటి పథకంను పునరుద్ధరించుటకు జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ చొరవతో జడ్పీనుండి పది లక్షలు స్థానిక శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు చొరవతో మండల పరిషత్తు నుండి 12 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినట్లు చీమకుర్తి జడ్పిటిసి వేమాశ్రీనివాసరావు తెలిపారు. ఆ నిధులతో అటు మద్రిపాలెం లో ఇటు కేవీ పాలెంలో నిర్మాణ దశ నుండి పూర్తి కావచ్చిన పనులను స్థానిక చీమకుర్తి మండల డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నారాయణ ఆర్డబ్ల్యూఎస్ జేఈ శాంతి ప్రియ, కాంట్రాక్టర్ హరిబాబు స్థానికులతో కలిసి పరిశీలించి పనులు త్వరగా తిన పూర్తి చేయాలని సూచించి అతిత్వరలో దిగువ గ్రామాల ప్రజల త్రాగునీటి ఇబ్బందులు తొలగించనున్నట్లు జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు తెలిపారు.

# మాదిగలు రాజకీయ శక్తిగా ఎదగాలి

## ఈదుమూడిలో ఘనంగా ఎంఆర్‌పిఎస్ 32వ వార్షికోత్సవ వేడుకలు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: వర్గీకరణ ఉద్యమం ద్వారా సాదించుకున్న రిజర్వేషన్ అవకాశాలను అందిపుచ్చుకొని రాజకీయ శక్తిగా ఎదగాలని పలువురు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. ఎంఆర్‌పిఎస్ ఏర్పాటు పురిటిగడ్డ అయిన నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలో సోమవారం 32వ వార్షికోత్సవ వేడకలు ఘనంగా నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాలనుండి వచ్చిన నాయకులతో గ్రామంలో డప్పుల ప్రదర్శన నిర్వహించారు. వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. పల్లె పెద్ద కొమ్మూరి సైమన్ ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేసారు. వర్గీకరణ విజయోత్సవ సభకు వ్యవస్థాపక సభ్యులు కొమ్మూరి గరటయ్య మాదిగ అద్యక్షత వహించారు. సభలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక ప్రదాన కార్యదర్శి పొనుగోటి కృపాకర్ మాదిగ, వ్యవస్థాపక సభ్యులు ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ, కొమ్మూరి కనకారావు మాదిగ, దండు వీరయ్య మాదిగ, తదితరులు మాట్లాడుతూ 32 సంవత్సరాల సుదీర్ఘ ఎస్‌సి వర్గీకరణ పోరాట పలితంగా విజయం సాదించుకున్నామన్నారు. ఎస్‌సి వర్గీకరణ చట్టం ఆర్డినెన్స్ జిఓ లను ఎంఆర్‌పిఎస్ నాయకులు సభలో ఆవిష్కరించారు. సభకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి బారీగా పాల్గొన్నారు. ఈదుమూడి గ్రామంలో డప్పుల మోతలతో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ధొక్కా మాణిక్యవరప్రసాదు, తేలుపోగు వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, మేరికుమారి, పాలడగు శ్రీనివాసరావు, కెవి నారాయణ, ఇంటూరి రోశియ్య, కొమ్మూరి హేమారావు, మల్లెల ప్రసాదు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు వామపక్షాల మద్దతు

## వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలి - వామపక్ష నేతలు పిలుపు



ఒంగోలు, మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసేందుకు విశాల మద్దతును కూడగట్టాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు సిపిఐ ఎమ్ఎల్ జిల్లా కార్యాలయం తరిమల నాగిరెడ్డిభవన్‌లో జరిగిన సమావేశంలో ప్రైవేటికరణకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగాల పరిరక్షణకు చేపట్టిన దేశావ్యాప్త సమ్మెకు వామపక్షాలు మద్దత్తు ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు. ఆంధ్రుల హక్కు విశాఖ హక్కు పేరుతో 32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును సైతం ప్రైవేటీకరించేందుకు కేంద్రం యోచిస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు ఎస్ లలిత కుమారి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సి హెచ్ సాగర్, సిపిఐ జిల్లా నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడారు.

# రేపు జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జులై 9న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఎన్‌ఎస్‌పి కాలనీ నుండి సిఐటియూ ఆఫీస్ వరకు జరిగింది. ముందుగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వెంకట్రావు జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మారుస్తూ ఉన్న కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకు వచ్చిందని వాటిని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు జిల్లా నాయకులు పూసపాటి వెంకట్రావు సిఐటియు మండల నాయకులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని వెల్లల చెరువు గ్రామ శివారు నయారా పెట్రోల్ బంకు వద్ద గుంటూరు కర్నూలు హైవేపై సోమవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమ యంలో ట్రాక్టర్‌ను పంగులూరు మండలం రామకూరు గ్రామానికి చెందిన నల్లపాటి మల్లికార్జున రావు డ్రైవింగ్ చేస్తుండగా రోడ్డు గుంతల మయం గా ఉండడంతో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు ప్రక్కన బోల్తా కొట్టింది. తలకు గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు వినుకొండ వెళ్లేందుకు ట్రాక్టర్ పై బయలుదేరి వెళుతుండగా ప్రమాదం జరిగినట్లు ఎస్సై ఎం పట్టాభిరామయ్య తెలిపారు. మృతుని మామ తేలప్రోలు ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు





# ఘనంగా పద్మశ్రీ కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

కురిచేడు, మేజర్‌న్యూస్:మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న జన్మదిన వేడుకలు సోమవారం కురిచేడు నందు గల బాబు జగజీవన్ రావ్ స్థూపం వద్ద కురిచేడు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు అధ్యక్షులు కంభం పాటి జోసెఫ్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చడం జరిగింది. దీనితోపాటు ఎమ్మార్పీ ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కూడా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పులిహార పంచిపెట్టారు. అనంతరం కంభం పాటి జోసెఫ్ మాదిగ మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాల ప్రజా జీవితం అవిశ్రాంతిగా పోరాడి అణగారిన దళిత ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాటం చేశారని ఆయనను కొనియాడారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ఎంఈఎఫ్ నాయకులు జ్ఞాన సుందర్‌రాజ్ మాదిగ, ఎం.ఈ.ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు బొంత ఏసుదాస్ మాదిగ, ఎం.ఈ.ఎఫ్ మండల అధ్యక్షులు కేసనపల్లి కోటేశ్వరరావు మాదిగ, కురిచేడు టౌన్ అధ్యక్షులు కంభంపాటి ప్రశాంత్ మాదిగ, బరిగల రూతుబాబు మాదిగ, ఎం.ఈ.ఎఫ్ జిల్లా నాయకులు శేషు మాదిగ, అనపర్తి సైమన్ మాదిగ, మండల ఎం.ఇ.ఎఫ్ నాయకులు బడిపాటి మరియదాస్ మాదిగ, కురిచేడు మండలంలోని 15 పంచాయతీల గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులతో పాటుగా అభిమానులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మంద కృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా పుల్లలచెరువు మండలంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ జెండాను పుల్లలచెరువు మండల కేంద్రంలో అలాగే ఆర్.ఉమ్మడివరం గ్రామంలో ఎంపీపీ కందుల వెంకటయ్య ఆవిషరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బడిపాటి ఓబులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 31వ సంవత్సరం పూర్తయి మంద కృష్ణ మాదిగ 60 సంవత్సరాలు నిండిన సందర్భంగా ప్రతి పల్లెలలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించాలని మందకృష్ణ అదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ జెండా ఎగర వేశారని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ ఏర్పడిన తర్వాత వర్గీకరణ పోరాటం విజయవంతంగా ముగిసింది ఎమ్మార్పీఎస్ పోరాటం ద్వారా రిజర్వేషన్ ఫలాలు మొన్న జరిగిన డీఎస్సీ పరీక్షలలో మాదిగలకు పెద్దపీట వేశారని తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ పోరాటాలకు ప్రతి ఒక్కరూ కదిలి రావాలి అని సింగ ప్రసాద్ తెలియజేశారు. ఇందులో భాగంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బడిపాటి ఆంజనేయులు మాదిగ, చిరదల బాల ముసలయ్య మాదిగ, బడిపాటి నాగేష్ మాదిగ, రావూరి ఆనందరావుమాదిగ, మాదిగయూత్ కూడా పాల్గొన్నారు.


# డ్రగ్స్ రహిత సమాజ స్థాపన లక్ష్యం: సిఐ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమాజంలో మత్తుపదార్ధాలను పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ రహిత సమాజస్థాపనకు విద్యార్థులు ప్రజలు ప్రతిఒక్కరు కృషిచేయాలని పామూరు సిఐ భీమానాయక్ సూచించారు. సోమవారం మండలంలోని సి.నాగులవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలు ఆరోగ్యసమస్యలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బి.డేవిడ్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలు అలవాటు వలన ఆరోగ్య సమస్యలు, సమాజంలో వ్యక్తిగత గౌరవం దెబ్బతింటున్నట్లు ప్రతిఒక్కరు సమాజంలో డ్రగ్స్ లేకుండా వ్యతిరేకంగా పోరాటం చేయాలని గ్రామాల్లో డ్రగ్స్ వలన కలిగే నష్టాలు గురించి విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సిఐ సూచించారు. కార్యక్రమంలో సిఐ భీమానాయక్, హెచ్.యం. డేవిడ్, నాయకులు ముప్పాళ్ల వసంతరాజు(సర్పంచ్), పసుపులేటి గురుకృష్ణ, శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిరసన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో చీరాల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సందర్భంగా డిటికి వినపత్రం అందజేశారు. సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో అనేకమంది పేదలు ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ పేదల గుడుగోడు పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజా మద్దతు ఏర్పడిన కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రహమత్, ఇక్బాల్, ఆమెన్, కరిముల్లా, రాజు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాల హాస్టల్ డే వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న డా. ఎన్.టి.ఆర్. ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, బాపట్ల వారి వార్షిక కళాశాల మరియు హాస్టల్ డే %-% 2025 వేడుకలు కళాత్మకత, సాంస్కృతిక విలువల సమ్మిళితంగా, ఆదర్శంగా, అత్యంత ఉత్సాహభరితంగా సోమవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ప్రారంభమే ఒక కళాత్మక పండుగలా సాగింది. విద్యార్థులచే సమర్పించబడిన వెల్‌కమ్ డ్యాన్స్ వినూత్నతకు, శ్రద్ధకు, శ్రావ్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఆపై భారతదేశ వివిధ రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబిస్తూ మలిచిన రాజ్యాల ప్రాతినిధ్యం నృత్యాలు, పలు ప్రాంతీయ వేషధారణలతో, సంగీత నృత్యాల సమ్మేళనంగా, భారతీయ ఐక్యతకు మార్గదర్శిగా నిలిచాయి. తర్వాత విశ్వవిద్యాలయ గీతాన్ని ఆలపించడంతో పాటు, దీపప్రజ్వలన కార్యక్రమం జరగడం ద్వారా వేడుకలకు శాస్త్రీయ ఘనత చేకూరింది. కార్యక్రమాన్ని ముఖ్యంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎం.సర్దార్‌బేగ్ తమ కాలేజీ నివేదిక ద్వారా




ప్రారంభించారు. ఇందులో విద్యార్థుల బహుముఖ ప్రతిభను గుర్తించి, ఫుడ్ సైన్స్ రంగంలో విద్యార్థులు చేపడుతున్న కొత్తదన ప్రయత్నాలను, పరిశోధనాభిముఖతను విశేషంగా ప్రశంసించారు.హాస్టల్ వార్డెన్ వై. అరుణ కుమారి హాస్టల్ నివేదికను సమర్పిస్తూ, హాస్టల్ వాతావరణాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళతామన్నారు.డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా. ఎ. మణి అధ్యక్ష ప్రసంగం విద్యార్థుల్లో విజ్ఞానబద్ధమైన ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఉండింది. వారి మాటలు విద్యార్థులలో నవ ఉత్తేజాన్ని నింపాయి.గౌరవ అతిథిగా విచ్చేసిన డా. ఏ.వి. రమణా ఫుడ్ టెక్నాలజీ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను విశ్లేషిస్తూ, విద్యార్థులను సిద్ధంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన ఆంగ్రు ఉపకులపతి డా. శారద జయలక్ష్మి దేవి మాట్లాడుతూ విద్యార్థులు తమలోని విజ్ఞానాన్ని మానవ కళ్యాణానికి ఉపయోగించాలి. ఫుడ్ సైన్స్ అనేది కేవలం ఒక శాస్త్రమే కాకుండా, సమాజాన్ని ఆరోగ్యంగా మార్చే శక్తి అని పేర్కొన్నారు.ప్రత్యేక అతిథిగా విచ్చేసిన పొట్లూరి భాస్కర రావు విద్యార్థుల్లో పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలపై దృష్టిపెట్టి, ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం జరిగిన స్పోర్ట్స్ %ఃఽ% సాంస్కృతిక విభాగాల బహుమతి పంపిణీ కార్యక్రమం విద్యార్థుల విజయాలను ఘనంగా గుర్తించిన ఘట్టంగా నిలిచింది.విద్యార్థుల ప్రదర్శించిన ఆధునిక నృత్యాలు, థీమ్ స్కిట్‌లు, మైమ్ ప్రదర్శనలు కళాశాల స్థాయిని ప్రతిబింబించేలా, ఆహ్లాదకరంగా, ఆలోచింపజేసేలా సాగాయి. ఈ సందర్భంగా కాలేజీ వార్షిక ఫుడ్ టెక్నాలజిస్ట్ మ్యాగజైన్‌ను విడుదల చేయగా, హాస్టల్ కార్మికులకు కొత్త దుస్తుల పంపిణీ జరగడం మానవతా విలువలకు అద్దం వేసింది. జాతీయ గీతంతో అధికారిక కార్యక్రమం ముగిసింది. అనంతరం విందు నిర్వహించబడింది. చివరిగా డా. ఎస్. బ్లెస్సీ సాగర్ సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ వేడుకల విజయవంతతకు తోడ్పడిన ప్రతి విద్యార్థి, అధ్యాపకుల కృషిని కొనియాడారు.



## సూపర్ పాలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు: ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని బాపట్ల పట్టణంలోని 6,7 వ వార్డులలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. గత 5 ఏళ్ల వైకాపా పాలనలో విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తూ, ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,6వ వార్డు ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి,7వ వార్డు ప్రెసిడెంట్ కేసాని వీరు రాఘవులు, క్లస్టర్ ఇన్ ఛార్జ్ ఫరీద్ మస్తాన్ , క్లస్టర్, బూత్ ఇన్ ఛార్జ్ లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలకు విద్యా విషయిక సామగ్రి అందజేత

అద్దంకి, మేజర్ న్యూస్:రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి పుట్టినరోజు సందర్భంగా, వారి సౌజన్యముతో, తిమ్మాయ పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 7500 విలువ చేసే విద్యా విషయిక సామాగ్రి సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పురుషోతమ్మ మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి తను పుట్టి పెరిగిన తిమ్మాయపాలెం లోని పాఠశాలలకు సహాయం చేయటంలో ముందుంటారని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి - 2 అనంతు శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలకు పెద్దమనసుతో పుట్టంరాజు అవసరమైన అన్ని పుస్తకాలు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## డిటి కాలనీలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అధ్యక్షతన గ్రామ గ్రామాలలో నిర్వహించారు. ఇప్పటికే పలు గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. సోమవారం మండల, గ్రామ పార్టీ అధ్యక్షులు , గ్రామ పార్టీ కన్వీనర్ పురిని శివారెడ్డి అలియాస్ శివ ఆధ్వర్యంలో కొత్తపట్నం డిటి కాలనీ నందు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. రాష్ట్ర గౌడ సంఘం డైరెక్టర్ రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి జరుపుకుంటూ వస్తున్నారని ప్రతి ఇంటిలో ప్రభుత్వ పథకాలు అందయా లేదా అడిగి తెలుసుకున్నారు.



తల్లికి వందనం దాదాపు ప్రతి ఇంటిలో కనీసం ఇద్దరూ ముగ్గురు విద్యార్థులకు అందే అన్నారు దీపం పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అన్నా క్యాంటీన్లు పునరుద్ధీకరణ, డ్వాక్రా మహిళలకు 28 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు 13 నుండి 11 శాతానికి వడ్డీ తగ్గించి ఇవ్వడం జరిగింది. గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు వేయడానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏడు కోట్లతో సిసి రోడ్లు వేశారు. ఈ కార్యక్రమంలో మండల ఐ టిడిపి ప్రధాన కార్యదర్శి పురిని నాంచార్లు, ఐటిడిపి గ్రామ అధ్యక్షులు కే.అనిల్, గ్రామ తెలుగు యువత అధ్యక్షుడు రాగాల హరిబాబు, గ్రామ బూత్ ఇన్చార్జులు, నాటారు సురేష్, కార్తీక్, శివాలయం ట్రస్ట్ చైర్మన్ పురిని శివ, పురిని నాంచార్లు కో కన్వీనర్లు రామలింగం, అయ్యప్ప తదితరులు పర్యటించి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## మొహరం వేడుకల్లో కాంగ్రెస్ నేతల పూజలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండ లంలోని తుమ్మల చెరువు మొహరం వేడుకల్లో ఖాసీం స్వామి దర్గాని సంద ర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆదివారం మొహరం పండుగ సందర్భం గా ప్రకాశం జిల్లా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలో జరిగిన బడే శరగత్ కార్యక్రమంలో ఖాసీం స్వామి దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షేక్ సైదా, రాష్ట్ర అసంఘటిత కార్మిక సంఘం అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పాలపర్తి విజేశ్ రాజ్, కొండేపి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు రెహనా భాను, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ షంషేర్ ఆలీ, షేక్ మహబూబ్ అలీ, మార్కాపురం, పొదిలి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, ముల్లా జిల్లాని, కొనకనమిట్ల, పొదిలి, తర్లుపాడు, మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మానియేల్, కొట్టు వరప్రసాద్ బాబు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ అలీ, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్ల ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, కాంగ్రెస్ పార్టీ బృందానికి సాంప్రదాయ పద్ధతిలో మేళతాలతో, డప్పు వాయిద్యాలతో, బాణసంచా కాల్పులతో ఊరి చివరి నుంచి సాదరంగా స్వాగతం పలికి కాశిస్వామి దర్గాకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రానున్న రోజుల్లో దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ షర్మిల రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆ దేవుని ప్రార్థించినట్లు సైదా తెలిపారు.

## ఎస్టీ యానాధులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎస్టీ యనాధులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏకశిరి నరసింహారావు అన్నారు.కర్లపాలెం రెవెన్యూ కార్యాలయంలో కొత్తనందయపాలెం సీతానగరం ఎస్టీ కాలనిలో ఉంటున్న ఎస్టి యనాదులు మాకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహశీల్దార్ షాకిర్ పాషాకు అర్జి అందజేశారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ గత 30,40సంవత్సరాల క్రిందట యస్.టి యానాదులైన మాకు ప్రభుత్వం వారు మమ్ములను గుర్తించి 35 కుటుంబాల వారికి ఇళ్ళ స్థలములు ఇచ్చి మాకు ఇళ్ళు కట్టటం జరిగింది. ఆ కుటుంబాలలో ఒక్కోక్క ఇంటిలో రెండు కుటుంబాలు ఉంటున్నారు. ఆ ప్రక్కనే ఉన్న ప్రభుత్వం భూమి అయిన ఎసైన్డ్ ల్యాండ్లో యస్.టి. యానాదులమైన మేము 6,7 సంవత్సరాల నుండి ఆ స్థలంలో నివాసముంటున్నాము.పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలోని ఆస్థలమును సర్వేచేయంచి మాకు న్యాయం చేయవలసినదిగా కోరుచు న్నామని నాయకులు ఏకశిరి నరసింహారావు, కె.శ్రీనివాసరావులు తెలిపారు.